జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 6 సంచిక 358 | హైదరాబాద్, మార్చి 20, సోమవారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

# మళ్లీ ఢిల్లీకి కవిత.. ఈడీ విచారణకు హాజరుపై వీడని సస్పెన్స్



న్యూఢిల్లీ: ఢిల్లీ మద్యం పాలసీ కేసులో సోమవారం జరగాల్సిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) విచారణకు కల్వకుంట్ల కవిత హాజరవడంపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఆదివారం ప్రత్యేక విమానంలో హైదరాబాద్ నుంచి ఢిల్లీ చేరుకున్న కవిత, విచారణకు హాజరవడంపై ఎలాంటి ప్రకటన చేయలేదు. సుప్రీంకోర్టులో తాను దాఖలు చేసిన పిటిషన్‌పై ఆదేశాలు వచ్చే వరకు విచారణ జరపడం సరికాదంటూ ఈడీకి లేఖ రాసినప్పటికీ, ఈ నెల 20న విచారణకు హాజరుకావాలంటూ ఈడీ మరోసారి సమన్లు జారీ చేసిన విషయం తెలిసిందే. తాజా సమన్లపై ఆమె ఎలా స్పందిస్తారన్నది ఆసక్తికరంగా మారింది. అయితే ఆదివారం ఢిల్లీ చేరుకోవడంతో సోమవారం విచారణకు హాజరవుతారా లేక, తన పిటిషన్‌పై వెంటనే విచారణ చేపట్టాలంటూ సుప్రీంకోర్టును సోమవారం కోరతారా అన్న విషయంపై ఉత్కంఠ నెలకొంది. ఆదివారం రాత్రి గం. 7.15 సమయంలో ఢిల్లీలోని తెలంగాణ సీఎం అధికారిక నివాసానికి చేరుకున్నారు. ఆమెతో పాటు సోదరుడు, రాష్ట్ర మంత్రి కేటీ రామారావు, ఎంపీలు జోగినపల్లి సంతోష్ కుమార్, వద్దిరాజు రవిచంద్ర (గాయత్రి రవి) మరికొందరు కుటుంబ సభ్యులు వచ్చారు.

గత విచారణకు కలిసొచ్చిన సాంకేతిక లోపం

మార్చి 16న విచారణకు హాజరుకావాలంటూ ఈడీ జారీ చేసిన సమన్లలో ఉన్న సాంకేతిక లోపం విచారణకు హాజరుకాకుండా తప్పించుకోడానికి ఆస్కారం కల్పించింది. ఆ సమన్లలో 'వ్యక్తిగతంగా' హాజరుకావాలని ప్రత్యేకంగా పేర్కొనకపోవడంతో తన బదులుగా ఒక ప్రతినిధిని నియమించి ఈడీ ఆఫీసుకు పంపించారు. కవిత తరఫున న్యాయవాది సోమ భరత్ కుమార్ ఈడీ ఆఫీసుకు వెళ్లి, ఈడీ కోరిన బ్యాంకు స్టేట్మెంట్లు, వ్యాపార లావాదేవీలకు సంబంధించిన డాక్యుమెంట్లను అందజేశారు. తద్వారా ఆ రోజు వ్యక్తిగతంగా

(మిగతా 2లో..)

## దేశ సంపద కార్పొరేట్లకు ధారాదత్తం : కూనంనేని సాంబశివరావు



జహీరాబాద్, మార్చి 19 ప్రజా పాలన ప్రతినిది: : ప్రధాని నరేంద్ర మోదీ దేశ సంపదను కార్పొరేట్లకు ధారాదత్తం చేస్తున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు విమర్శించారు. ఆదివారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో నిర్వహించిన పార్టీ కార్యక్రమంలో మాట్లాడారు. ఆదానీ, అంబానీ లాంటి కార్పొరేట్ల శక్తులకు దేశ సంపదను అప్పనంగా అప్పగిస్తున్నారని ఆరోపించారు.

పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలు పెంచి పేదలను ఇబ్బందులకు గురిచేస్తున్నదన్నారు. బీజేపీ సర్కారు ప్రతిపక్షాలను వేధించడమే పనిగా పెట్టుకున్నదని విమర్శించారు. దేశంలో నరేంద్రమోదీ పాలనలో వైషమ్యాలు పెరిగాయని పేర్కొన్నారు. బీజేపీ కో హఠావో.. భారత్ బచావ్ నినాదంతో సీపీఐ రాష్ట్రవ్యాప్తంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని వెల్లడించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి జలాలొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకుంటాం : మంత్రి ఎర్రబెల్లి

మహబూబాబాద్ : అకాల వర్షం, వడగళ్లవానతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకుంటామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వెల్లడించారు. మహబూబాబాద్ జిల్లా మాటేడు గ్రామంలో రాత్రి వడగళ్లవానతో నష్టపోయిన పంటలను, పండ్లతోటలను ఆదివారం పరిశీలించారు.

రాత్రి కురిసిన అకాల వర్షం అపార నష్టాన్ని కలిగించిందని ఆయన పేర్కొన్నారు. మిరప, మక్కజొన్న, మామిడి, టమాటో, వరి, కూరగాయలు వంటి పంటలతోపాటు కొన్ని చోట్ల ఇండ్లు దెబ్బ తిన్నాయని పేర్కొన్నారు. నష్టపోయిన రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని తెలిపారు. అధికారులు పంట నష్టాల అంచనా వేస్తున్నారని ఆయన వివరించారు.

వ్యవసాయ, రెవెన్యూ వంటి శాఖల అధికారులు సర్వే నిర్వహిస్తున్నారని, పంట నష్టాల అంచనాలు తేలిన తర్వాత పరిహారం అందించే విషయంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుం దని స్పష్టం చేశారు.

## గుండె పగిలింది, నమ్మకం సడలింది.. పరీక్షాపత్రాల లీకేజీపై యువత అసహనం




హైదరాబాద్, మార్చి 19 ప్రజా పాలన ప్రతినిది: తెలంగాణ కోసం తెగించి కొట్లాడిందే ప్రధానంగా యువత, విద్యార్థులు ఉద్యోగాల కోసం. తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదిందే ప్రధానంగా ఉద్యోగకాంక్ష. ఆలస్యమైనా నోటిఫికేషన్లు వచ్చాయని.. చదువులో మునిగిపోయిన విద్యార్థులకు, ఏజ్ బార్ అయినా తల్లితండ్రుల కోరిక తీర్చేందుకు అప్పులు.. బాధలు దిగమింగి ఏళ్ళకుఏళ్ళుగా హాస్టళ్ళలో మగ్గుతున్న విద్యార్థులకు ఇపుడు భరోసా ఎవరు? ఒకటా.. రెండా వరుస పేపర్ల లీకేజీలు. తెరవెనుక కథలు.. అన్నీ విద్యార్థుల గుండెలు బద్దలు చేస్తున్నాయి. అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహాన్ని కలిగిస్తున్నాయి. 30లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు పట్ల అత్యంత నిర్లక్ష్యంగా వ్యవచహరించిన వ్యవస్థపై, పర్యవేక్షణా లోపాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. పరీక్షకు ప్రిపేరయ్యే విద్యార్థి కష్టం వెనుక ఎంతోమంది ఆశలు ఉంటాయి.

అప్పులు చేసి కోచింగ్ సెంటర్లకు వేలకు వేలు ఫీజులు చెల్లించిన విద్యార్థులు.. ఈ సారి నోటిఫికేషన్లలో జాబ్ కొట్టి.. సెటిలవ్వాలని, తల్లితండ్రుల కష్టం తీర్చాలని శక్తికి మించి పనిచేసిన విద్యార్థుల హృదయాలు లీకేజీలతో ముక్కలయ్యాయి. కుటుంబపోషణ భారంగా మారినా.. నోటిఫికేషన్ల నేపథ్యంలో ప్రాణాలు పణంగా పెట్టి పరీక్షలు రాసిన విద్యార్థులు లీకేజీ షాక్‌తో అంతర్మథనంలో కూరుకుపోయారు. ఎక్కువ నోటిఫికేషన్లు రావడంతో.. నిరుద్యోగులను లక్ష్యంగా చేసుకుని, టీఎస్‌పీఎస్సీ కాన్ఫిడెన్షియల్ విభాగం నుంచి పలు ఉద్యోగాలకు సంబంధించిన ప్రశ్నాపత్రాలను దొంగిలించి, లక్షల రూపాయలకు ఆ పేపర్లను అమ్ముకోవడం.. లక్షలాది మంది నిరుద్యోగుల జీవితాలను బజారున పడేసింది. వారి జీవితాలను అంధకారం చేసింది.


## పెట్రోకెమికల్ ప్రాజెక్ట్‌ను నిలిపేసిన అదానీ.. హిండెన్‌బర్గ్ దెబ్బకు నిలిచిపోయిన ప్రాజెక్ట్




న్యూఢిల్లీ:పపంచ కుబేరుడిగా అనతి కాలంలోనే రాకెట్ వేగంతో ఎదిగిన అదానీ గ్రూప్ అధినేత గౌతం అదానీ హిండెన్‌బర్గ్ దెబ్బకు విలవిల్లాడుతున్నారు. తాజాగా 34,900 కోట్ల పెట్టుబడితో ప్రారంభించిన పెట్రోకెమికల్ ప్రాజెక్ట్‌ను నిలిపేస్తున్నట్లు అదానీ గ్రూప్ వెల్లడించింది. గుజరాత్‌లోని ముంద్రా పోర్టు సమీపంలో దీన్ని నిర్మించాలని అదానీ గ్రూప్ నిర్ణయించింది. అదానీ ఎంటర్‌ప్రైజెస్‌కు అనుబంధంగా ముంద్రా పెట్రోకెమ్ లిమిటెడ్‌ను 2021లో ఏర్పాటు చేశారు. ఈ ప్లాంట్‌ను గుజరాత్‌లోని కచ్‌లో ఉన్న అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్‌కు చెందిన భూమిలో ఏర్పాటు చేయాలని

(మిగతా 2లో..)

## తెలంగాణ మిల్లెట్ మ్యాన్ పీవీ సతీష్ కన్నుమూత.. సంతాపం ప్రకటించిన మంత్రులు నిరంజన్ రెడ్డి, హరీష్‌రావు



హైదరాబాద్, మార్చి 19 ప్రజా పాలన ప్రతినిది: చిరుధాన్యాల సంరక్షణకు జీవితాంతం కృషి చేయడమే గాక, సంఘం రేడియో పేర కమ్యూనిటీ రేడియో స్టేషన్‌ను ప్రారంభించి నిరక్షరాస్యులైన మహిళలతోనే వ్యవసాయంపై రేడియో కార్యక్రమాలు నిర్వహించిన దక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ (డీడీఎస్) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పీవీ సతీష్ (77) కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా అస్వస్థతతో ఉన్న ఆయన ఆస్పత్రిలో చికిత్స పొందుతూ నగరంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో ఆదివారం ఉదయం మరణించారు. సోమవారం ఉదయం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం పస్తాపూర్‌లో అంత్యక్రియలు జరుగుతాయని డీడీఎస్ సంస్థ ప్రకటించింది. మిల్లెట్ మ్యాన్ ఆఫ్ తెలంగాణగా పేరుగాంచిన పెరియపట్న వెంకటసుబ్బయ్య సతీష్ (పీవీ సతీష్ ) కర్నాటకకు చెందిన వారు. మైసూర్‌లో జన్మించారు.

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మాస్ కమ్యూనికేషన్, న్యూఢిల్లీలో గ్రాడ్యుయేట్

(మిగతా 2లో..)

## న్యాయవ్యవస్థలో సామాజిక న్యాయం కోసం నాగేందర్ ని గెలిపిద్దాం లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రముఖ హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి పిలుపు ....



హైదరాబాద్, మార్చి 19 ప్రజా పాలన ప్రతినిది: హైదరాబాద్ మెట్రోపాలిటన్ క్రిమినల్ కోర్ట్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పోటీ చేయుచున్న సౌత్ ఇండియా జాక్ అడ్వకేట్ అసోసియేషన్ అధ్యక్షులు అడ్వకేట్ నాగేందర్ గారికి మద్దతు తెలియజేసిన లాయర్స్ ఫోరమ్ ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రముఖ హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి కురుమ నాంపల్లి క్రిమినల్ కోర్టు ఆవరణలో ఉన్న న్యాయ దేవత విగ్రహం ముందు ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా లాయర్స్ ఫోరం ఫర్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్రి స్వామి మాట్లాడుతూ న్యాయవ్యస్థలో సామాజిక న్యాయాన్ని పాటించడం కోసం బడుగు బలహీన వర్గాల అభ్యర్థి అయిన నాగేందర్ గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నర్రి స్వామి గారు న్యాయవాద మిత్రులందరికీ తెలియజేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు వెంకటేష్ సతీష్ చంద్రమౌళి సుదర్శన్ జీవన్ సత్యనారాయణ హరీష్ వీరయ్య మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## మాస్టర్ కీ టీవీ ఛానల్

ప్రస్తుతము తెలుగు రాష్ట్రాలలో ఉన్న టీవీ చానల్స్ అన్నీ మూడు పొలిటికల్ పార్టీలకు, మూడు కులాలకు పరిమితమై ఉన్నాయి. వారు వారి పార్టీలకు, కులాలకు అనుకూలమైన వార్తలను మాత్రమే ప్రసారం చేస్తున్నారు.

ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్కరి మనోభావాలను, సమస్యలను ఛానల్ ద్వారా ప్రసారం చేసే ఉద్దేశంతో ఒక కొత్త స్కీమ్ ని ప్రవేశపెట్టాము.

టీవీ ఛానల్లో మీ వార్తలు రావాలనుకుంటున్నారా...

TS & AP రాష్ట్రాలలో ఉన్న ఉద్యోగస్తులు, ఉద్యోగ సంఘాలు, కుల సంఘాలు, వివిధ పార్టీలకు చెందిన కార్పొరేటర్లు, ప్రెసిడెంట్లు, ఎం.పీ.టీసీలు, జడ్పీటీసీలు, సోషల్ లీడర్స్, NGOs కు సంబంధించిన వ్యక్తులు / సంస్థల యొక్క వార్తలు, అభిప్రాయాలు, సమస్యలు చానల్ ద్వారా 100% ప్రసారం చేయబడును.

*లైవ్ డిస్కషన్ లో పాల్గొనే అవకాశం ఇవ్వబడును.*

*ప్రసారం చేసిన తర్వాత యూట్యూబ్ లింకు కూడా ఇవ్వబోతున్నాము.*

*వార్తలు పంపటానికి ఒక ప్రత్యేక టెలిగ్రామ్ నెంబర్ ని కూడా ఇస్తాము.*

వివరాలకు సంప్రదించండి.

Contact Numbers:

1. T.Aruna Kumari — Shares Executive — 91549 58315
2. G.Vasundhara — Accounts — 91549 58314
3. G.Srinivasrao — Ap Incharge — 94415 03772
4. Sri Buran Prabhakar, TS Incharge — 93479 70131
5. S.Venkateshwarlu, Executive.TS reporters 90521 16405

# మళ్లీ ఢిల్లీకి కవిత.. ఈడీ విచారణకు హాజరుపై వీడని సస్పెన్స్

(మొదటి పేజీ తరువాయి)

విచారణకు హాజరుకానప్పటికీ.. 'గైర్హాజరు'గా కూడా పరిగణించలేని పరిస్థితిని సృష్టించారు. అయితే ఆ లేఖలో సుప్రీంకోర్టులో తాను దాఖలు చేసిన పిటిషన్ గురించి వివరిస్తూ.. ఆ పిటిషన్‌పై మార్చి 24న సుప్రీం విచారణ జరపనుందని, సర్వోన్నత న్యాయస్థానం పరిధిలో వ్యవహారం ఉండగా ఈడీ తనను ప్రశ్నించడం సరికాదని కూడా పేర్కొన్నారు. అయినప్పటికీ ఈ నెల 20న విచారణకు హాజరుకావాలంటూ ఈడీ మరోసారి సమన్లు జారీ చేసింది.

ఈసారి పకడ్బందీగా సమన్లు

ఈడీ తాజా సమన్లలో ఈసారి 'వ్యక్తిగతంగా' అన్న పదాన్ని విస్మరించకుండా జాగ్రత్తపడ్డట్టు తెలిసింది. ఈ పరిస్థితుల్లో ఆమె సోమవారం నాటి విచారణను ఎదుర్కోక తప్పదని న్యాయనిపుణులు చెబుతున్నారు. విచారణలో భాగంగా తమ కస్టడీలో ఉన్న అరుణ్ రామచంద్రన్ పిళ్ళైను, కవితను ఎదురెదురుగా కూర్చోబెట్టి ప్రశ్నించాలని ఈడీ భావించింది. మార్చి 16న కవిత వ్యక్తిగతంగా విచారణకు హాజరుకాకపోవడంతో పిళ్ళైతో కన్‌ఫ్రంటేషన్ నిర్వహించడం కుదరలేదు. ఇదే విషయాన్ని స్పెషల్ కోర్టులో ప్రస్తావించిన ఈడీ, పిళ్ళై కస్టడీని పొడిగించాలని కోరింది. ఈ నెల 20 మధ్యాహ్నం గం. 3.00 వరకు కస్టడీని పొడిగిస్తూ ఈడీ కోర్టు అనుమతించింది. కస్టడీలో ఉన్నప్పుడు కన్‌ఫ్రంటేషన్ విధానంలో ప్రశ్నించడానికి వీలుంటుంది. తద్వారా ఒకే ప్రశ్నపై ఇద్దరు చెప్పే సమాధానాల్లో వ్యత్యాసాన్ని గుర్తించి, నిజాన్ని రాబట్టడం సాధ్యపడుతుంది. అందుకే సోమవారం నాటి విచారణకు వ్యక్తిగతంగా హాజరుకావాలని, పిళ్ళైతో కన్‌ఫ్రంటేషన్ జరపాల్సి ఉందని కవితకు జారీ చేసిన తాజా సమన్లలో విస్పష్టంగా పేర్కొన్నట్టు తెలిసింది.

మాగుంటకు మరోసారి సమన్లు?

ఇదే కేసులో ఈ నెల 18న విచారణకు హాజరుకావాలంటూ వైఎస్సార్సీపీ ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డికి సమన్లు జారీ చేయగా, ఆయన విచారణకు హాజరుకాలేదు. సమన్లకు జవాబిస్తూ ఈ-మెయిల్ చేశారని తెలిసినా, అందులో ఏ కారణాన్ని ప్రస్తావించారన్న విషయంపై స్పష్టత లేదు. మాగుంట ఢిల్లీ నివాసంలో పనిచేసే సిబ్బంది చెప్పిన సమాచారం ప్రకారం ఆయన శుక్రవారం రాత్రే హుటాహుటిన చెన్నై బయల్దేరి వెళ్లారు. మాగుంటను సైతం పిళ్ళైతో కలిపి కన్‌ఫ్రంటేషన్ పద్ధతిలో ప్రశ్నించడం కోసమే ఈడీ అధికారులు సమన్లు జారీ చేశారు. కానీ ఆయన హాజరుకాకపోవడంతో తదుపరి చర్యలు ఎలా ఉంటాయన్నది ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే ఈ కేసులో మాగుంట శ్రీనివాసులు రెడ్డి కుమారుడు మాగుంట రాఘవ రెడ్డిని దర్యాప్తు సంస్థలు అరెస్టు చేశాయి. మాగుంట కుటుంబం నిర్వహించే మద్యం వ్యాపారంలో రాఘవ రెడ్డి నేరుగా కంపెనీ డైరక్టర్‌గా ఉన్నారు. శ్రీనివాసులు రెడ్డి 2015-16లోనే చాలా కంపెనీల నుంచి వైదొలిగానని చెప్పారు. కానీ ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఆయన్ను సౌత్ గ్రూపులో భాగస్వామిగా దర్యాప్తు సంస్థలు సీబీఐ, ఈడీ పేర్కొన్నాయి. మద్యం పాలసీ రూపకల్పన సమయంలో ఢిల్లీ ప్రభుత్వ పెద్దలతో జరిగిన సమావేశాలు, మంతనాల్లో ఆయన కూడా ఉన్నారని, వివిధ స్టార్ హోటళ్లలో జరిగిన మీటింగులను సైతం ఉదహరిస్తూ రిమాండ్ రిపోర్టుల్లో, చార్జిషీట్లలో పేర్కొన్నారు. క్రమంలోనే మాగుంట శ్రీనివాసులు రెడ్డిని కూడా ప్రశ్నించాలని భావించారు. తాజాగా మరోసారి సమన్లు జారీ చేసేందుకు ఈడీ అధికారులు రంగం సిద్ధం చేసినట్టు తెలిసింది.

# తెలంగాణ మిల్లెట్ మ్యాన్ పీవీ సతీష్ కన్నుమూత..

(మొదటి పేజీ తరువాయి)

అయిన పీవీ సతీష్ జర్నలిస్టుగా జీవితం ప్రారంభించారు. రెండేళ్ల పాటు దూరదర్శన్‌లో టెలివిజన్ ప్రొడ్యూసర్‌గా పని చేశారు. ఆ తర్వాత సామాజిక సేవారంగంలోకి అడుగుపెట్టారు. అది కూడా తన సొంత రాష్ట్రం కర్నాటకను కాకుండా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకున్నారు. 1980 లో కొందరు మిత్రులతో కలిసి దక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీని ఏర్పాటు చేసి జహీరాబాద్ కేంద్రంగా సేవా కార్యక్రమాలను 40 ఏళ్లక్రితం ప్రారంభించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని వందలాది గ్రామాల్లో ఆయన చిరుధాన్యాలపై రైతులను ముఖ్యంగా మహిళలను చైతన్యం చేశారు. పేదరికం, జీవవైవిధ్యం, ఆహార భద్రత, మహిళల సాధికారత, సామాజిక న్యాయంపై వేలాదిమంది మహిళల్లో చైతన్యం తీసుకువచ్చారు.

ఈ అంశాలపై ఆందోళనలు చేపట్టి ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. సామాజిక మాధ్యమాలు చదువుకున్న వారికే పరిమితం అనుకుంటున్న దశలో అక్షరాస్యత లేని దళిత, గిరిజన, వెనుకబడిన వర్గాలకు చెందిన మహిళలను ఎలక్ట్రానిక్ జర్నలిస్టులుగా తీర్చిదిద్దారు. కమ్యూనిటీ రేడియోను స్థాపించి వ్యవసాయం,మహిళల సాధికారత, సామాజిక న్యాయం అంశాల్లో చైతన్య తీసుకువచ్చేందుకు కృషి చేశారు. తాను స్థాపించిన సంఘం రేడియోను కమ్యూనిటీ రేడియో స్టేషన్‌గా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరు తీసుకువచ్చారు. తాను చేపట్టిన సేవా కార్యక్రమాలతో అంతర్జాతీయంగా రాష్ట్రానికి పేరు తీసుకువచ్చారు.

నలభై ఏళ్ల క్రితం దక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీని స్థాపించి పాత పంటలు, సంప్రదాయ పంటల సంరక్షణకు ఉద్యమమే చేపట్టిన తెలంగాణ మిల్లెట్ మ్యాన్ పీవీ సతీష్ మృతికి వ్యవసాయ శాఖ మంత్రి ఎస్ నిరంజన్ రెడ్డి సంతాపం ప్రకటించారు. ఆయన మరణం బాధాకరమని వ్యాఖ్యానించారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. పీవీ సతీష్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రతి సంక్రాంతికి పాత పంటల జాతర నిర్వహించి పాత పంటల పరిరక్షణకు 1980 నుంచి కృషి చేస్తున్నారని మంత్రి కొనియాడారు. యునైటెడ్ నేషనల్ డెవలప్ మెంట్ ప్రోగ్రాంలో ఈక్వేటార్ అవార్డును గెలుచుకోవడం దేశానికే గర్వకారణమని నిరంజన్ రెడ్డి తెలియజేశారు.

దక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ వ్యవస్థాపకులు పీవీ సతీష్ మృతిపట్ల రాష్ట్ర ఆర్థిక, వైద్య శాఖ మంత్రి టి హరీష్‌రావు సంతాపం ప్రకటించారు. గొప్ప మానవతావాదిని కోల్పోయామని ఆదివారం ఒక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.

# రైల్వే బ్రిడ్జి టెండర్లు పూర్తయినా ముందుకు సాగని పని



ఆదిలాబాద్: ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రైల్వే అండర్, ఓవర్ బ్రిడ్జి నిర్మాణాలు ముందుకు సాగడం లేదు. ఈ పనులకు అనుమతులు, టెండర్లు పూర్తయినా పనులు చేసేందుకు అధికారులు చొరవ తీసుకోవడం లేదు. దీంతో ప్రయాణికులు ఎప్పటి లాగే ఇబ్బందులు పడుతున్నారు.

రైల్వే శాఖ ద్వారా అండర్ బ్రిడ్జి పనులు ప్రారంభం కాగా ఆరు నెలల క్రితం రూ. 30 కోట్లతో ఆర్అండ్?బీ ఆధ్వర్యంలో ఓవర్ బ్రిడ్జి టెండర్ ప్రక్రియ కూడా అయిపోయింది. అయినా పనుల్లో ఎలాంటి పురోగతి కనిపించడం లేదు. రెండు రైల్వే బ్రిడ్జిల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో రూ. 97 కోట్లతో పనులు చేపట్టాలని నిర్ణయించారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ. 57.71 కోట్లు, కేంద్ర వాటా రూ. 39.49 కోట్లు. అయితే మొదట ఆర్అండ్?బీ ఆధ్వర్యంలో చేపట్టే కోట్ల పనులకు గాను టెండర్లు పిలిచారు. ముందుగా రూ. 27 కోట్లతో టెండర్లు పిలువగా కాంట్రాక్టర్లు ఎవరూ ముందుకు రాలేదు. గతేడాది మార్చి నుంచి మే వరకు నాలుగు సార్లు టెండర్లకు దరఖాస్తులు ఆహ్వానించినా ఎలాంటి స్పందనా రాలేదు. ఐదోసారి రూ. 30 కోట్లకు అంచనాలు పెంచడంతో హైదరాబాద్ కు చెందిన ఓ కంపెనీ టెండర్లను దక్కించుకుంది.

స్పిన్నింగ్ మిల్లు ప్రాంతంలో ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనుల విషయంలో ఆర్?అండ్?బీ జాప్యం చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. సర్వే పనులు పూర్తయినప్పటికీ స్థల సేకరణ ప్రక్రియ ముందుకు పడటం లేదు. ఏడాది నుంచి టెండర్ల ప్రక్రియనే అవగా.. ఇప్పుడు పనులు ప్రారంభించేందుకు కూడా ఆలస్యం అవుతోంది. దీంతో ఈ నిర్మాణాలు పూర్తవుతాయా లేదా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. బ్రిడ్జి నిర్మాణం , బీటీ రోడ్డు నిర్మాణం, డ్రైనేజీల నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని సేకరించాల్సి ఉంది. దీనిపై స్థానికుల నుంచి అభ్యంతరాలు కూడా వచ్చే అవకాశం ఉంది.

రైల్వే ఓవర్, అండర్ బ్రిడ్జిల నిర్మాణం ఆదిలాబాద్ పట్టణ అభివృద్ధికే కాకుండా ప్రజలకు ఎంతో అవసరమైనది. తాంసి బస్టాండ్ వద్ద ఉన్న రైలు పట్టాలు అవతలివైపు దాదాపు ఏడు కాలనీలు ఉంటాయి. ఇక్కడి ప్రజలందరు తాంసి బస్టాండ్ వద్ద రైలు పట్టాలు దాటి పట్టణంలోపల మార్కెట్కు రావాల్సి ఉంటుంది. మరోపక్క తాంసి, తలమడుగు మండలాలకు వెళ్లే గ్రామాల ప్రజలు సైతం తాంసి బస్టాండ్ మీదుగానే రాకపోకలు సాగిస్తారు. అటు నిత్యం ఇండస్ట్రియల్ ఏరియాకు వెళ్లే కార్మికులు.. ఇలా ఉదయం, సాయంత్రం తాంసి బస్టాండ్ ప్రాంత పెద్ద ఎత్తున ట్రాఫిక్ ఉంటుంది. ఇక రైలు వచ్చే సమయాల్లో గేట్లు వేయడంతో పట్టాలకు ఇరువైపుల వాహనాలు కిలోమీటర్ మేర నిలిచిపోతాయి. బస్సులు, ఆటోలు, బైక్లు, కార్లు.. కాలినడకన వెళ్లేవారు.. ఇలా రైలుపట్టాలు దాటేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ఇక పత్తి మార్కెట్కు వచ్చే సమయంలో రైతుల పత్తి బండ్లు ఒక వైపు.. నిత్యం ఉండే ట్రాఫిక్ మరో వైపుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

రైల్వే ఓవర్ బ్రిడ్జీలకు సంబంధించి పనులను మరో పదిరోజుల్లో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటాం. టెండర్ల ప్రక్రియ ఇప్పటికే పూర్తైంది. ప్రస్తుతం స్థల సేకరణ పనులను చేయాల్సి ఉంది. ఎలాంటి ఆటంకాలు లేకుండా గడువులోగా పనులను పూర్తి చేస్తాం.

## నల్గొండ, ఖమ్మం జిల్లాలో ప్రమాదాలు.. నలుగురు మృత్యువాత..

నల్లగొండ, ఖమ్మం జిల్లాల్లో ఆదివారం జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో నలుగురు మృతి చెందారు. నల్లగొండ జిల్లా పెద్దకాపర్తి వద్ద జరిగిన ప్రమాదంలో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు.

ఇదే ఘటనలో మరో ఇద్దరికి గాయాలయ్యాయి. ద్విచక్ర వాహనం అదుపు డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులు తండ్రికొడుకులు హంద్రీరాజు, నోయల్‌గా గుర్తించారు.

గాయపడ్డ ఇద్దరిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఖమ్మం జిల్లాలో జరిగిన మరో ఘటనలో ఇద్దరు మృతి చెందారు. ఖమ్మం గ్రామీణ మండలం పెన్నకల్లు వద్ద ఆర్టీసీ బస్సు బైక్‌ను ఢీకొట్టిన ఘటనలో ఇద్దరు మృతి చెందారు.

# పెట్రోకెమికల్ ప్రాజెక్ట్‌ను నిలిపేసిన అదానీ.. హిండెన్‌బర్గ్ దెబ్బకు నిలిచిపోయిన ప్రాజెక్ట్

(మొదటి పేజీ తరువాయి)

నిర్ణయించారు. అమెరికాకు చెందిన హిండెన్‌బర్గ్ జనవరి 24న అదానీ గ్రూప్‌పై పలు ఆరోపణలతో సంచలన నివేదికను వెలువరించింది.

స్టాక్స్‌లో అవకతవకలకు పాల్పడుతుందని, అకౌంట్స్‌లో మోసాలు చేస్తోందని, షెల్ కంపెనీలు పెట్టి పన్నులు ఎగవేతకు, మనీ ల్యాండరింగ్‌కు పాల్పడుతుందని తీవ్రమైన ఆరోపణలు చేసింది. దీనిపై అదానీ గ్రూప్ ఎన్ని వివరణలు ఇచ్చినప్పటికీ, ఇన్వెస్టర్లలో విశ్వాసాన్ని నెలకొల్పలేకపోయారు. ప్రభుత్వం వైపు నుంచి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అదానీ జాగ్రత్తలు తీసుకున్నారు. స్టాక్ మార్కెట్‌లో మాత్రం అన్ని కంపెనీల షేర్లు 60 శాతానికి పైగా నష్టపోయాయి. ఫలితంగా అదానీ గ్రూప్ కంపెనీలు 140 బిలియన్ డాలర్ల సంపద నష్టపోయాయి.

ఇన్వెస్టర్లలో తిరిగి విశ్వాసాన్ని నెలకొల్పేందుకు అదానీ గ్రూప్ అన్ని ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా భారీగా ఉన్న రుణాలను చెల్లించడం మొదలు పెట్టింది. షేర్లను తనఖా పెట్టి తీసుకున్న కొన్ని రుణాలను సమయానికి చెల్లించింది. రుణ భారాన్ని తగ్గించుకోవడం ద్వారా తిరిగి మార్కెట్‌లో పుంజుకోవాలని ప్రయత్నిస్తోంది. అదానీ గ్రూప్‌కు ఉన్న రుణాల మూలంగా ఏ క్షణమైన అది తీవ్రమైన సమస్యకు దారితీయవచ్చని గతంలోనూ కొన్ని ఏజెన్సీలు హెచ్చరించాయి. హిండెన్‌బర్గ్ నివేదికతో అదానీ గ్రూప్ వెంటనే దిద్దుబాటు చర్యలు తీసుకుంది.

ఇప్పటికే అదానీ గ్రూప్ కొన్ని ప్రాజెక్ట్‌లను తాత్కాలికంగా నిలిపివేసింది. తాజాగా భారీ ప్రాజెక్ట్ పెట్రోకెమికల్స్ పనులను సస్పెండ్ చేస్తున్నట్లు అదానీ గ్రూప్ ప్రకటించింది. ఈ గ్రీన్ పీవీసీ ప్రాజెక్ట్‌ను సంవత్సరానికి 1 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో నిర్మిస్తున్నారు. తదుపరి నోటీస్ ఇచ్చే వరకు పెట్రోకెమ్ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అన్ని పనులను, కార్యకలాపాలను సస్పెండ్ చేస్తున్నట్లు అదానీ గ్రూప్ తెలిపింది. సరఫరాదారులు వెంటనే అన్ని సప్లయ్‌లను నిలిపివేయాలని కోరింది. ఇది ఊహించని పరిణామం అయినప్పటికీ, తప్పలేదని పేర్కొంది. అదానీ గ్రూప్‌లోని వివిధ ప్రాజెక్ట్‌లను సమీక్షిస్తున్నట్లు తెలిపింది.

ప్రస్తుతం నిలిపివేసిన ప్రాజెక్ట్‌ను అదానీ గ్రూప్ బొగ్గు ఆధారితంగా నిర్మిస్తోంది.

అదానీకి చెందిన ఆస్ట్రేలియా నుంచి బొగ్గును దిగుమతి చేసుకోనుంది. పీవీసీ పాలిమార్‌ను ఉత్పత్తి చేయనుంది. పీవీసీ ఉత్పత్తులకు ప్రపంచ వ్యాప్తంగా మంచి డిమాండ్ ఉంది. మన దేశంలోనూ సంవత్సరానికి 3.5 మిలియన్ మెట్రిక్ టన్నుల అవరం ఉందని అంచనా. ఈ పరిశ్రమ ఏటా 7 శాతం చొప్పున వృద్ధి చెందుతున్నది. ప్రస్తుతం మన దేశంలో పీవీసీ పాలిమార్ 1.4 మిలియన్ టన్నులు మాత్రమే ఉత్పత్తి అవుతోంది. దేశీయ అవసరాలకు ప్రస్తుతం దిగుమతులపై ఆధారపడుతున్నాం.

అదానీ గ్రూప్ ఇటీవలే 7 వేల కోట్ల బొగ్గు ప్లాంట్ కొనుగోలు నిర్ణయాన్ని కూడా రద్దు చేసుకుంది.

గ్రూప్ సంస్థల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడం, రుణాలు చెల్లించడం, ఇన్వెస్టర్ల విశ్వాసాన్ని తిరిగి పొందడం ద్వారా స్టాక్ మార్కెట్‌లో కంపెనీల షేర్లను పుంజుకునేలా చేయడంపై ప్రస్తుతం అదానీ గ్రూప్ దృష్టి కేంద్రీకరించింది. ప్రాజెక్ట్‌ల పున: సమీక్ష తరువాత భవిష్యత్‌లో నగదు లభ్యత, ఆర్థిక వనరుల అధారంగానే నిర్ణయం తీసుకుంటామని అదానీ గ్రూప్ ప్రకటించింది.

# తెలంగాణతో వాణిజ్యానికి ఇండోనేషియా ఆసక్తి : ఇండోనేషియా కాన్సులేట్ జనరల్ అగస్ సప్తనో



హైదరాబాద్ : భారత్, ఇండోనేషియా మధ్య వాణిజ్య సంబంధాలు రోజురోజుకూ బలోపేతమవుతున్నాయని భారత్‌లో ఇండోనేషియా కాన్సులేట్ జనరల్ అగస్ పీ సప్తనో పేర్కొన్నారు.

తెలంగాణలో ఐటీ, ఔషధాలు, జీవశాస్త్రాలు, ఏరోస్పేస్, డిఫెన్స్, ఆహార శుద్ధి, ఫర్నీచర్, విద్య, వైద్య పర్యాటకం తదితర రంగాల్లో వాణిజ్యానికి పుష్కలంగా అవకాశాలున్నాయని తెలిపారు. ఆయా రంగాల్లో తెలంగాణతో కలిసి ముందుకు సాగేందుకు ఇప్పటికే చర్యలు ప్రారంభించినట్లు చెప్పారు.

భారత్‌లో అగస్ సప్తనో పదవీకాలం ఈ నెల 31తో పూర్తవుతున్న సందర్భంగా తెలంగాణ వాణిజ్య, పారిశ్రామిక మండళ్ల సమాఖ్య(ఎఫ్‌టీసీసీఐ) ఆధ్వర్యంలో ఆదివారం నాంపల్లిలోని ఎఫ్‌టీసీసీఐలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 2018లో భారత్ - ఇండోనేషియా వ్యూహాత్మక భాగస్వామ్యం ప్రారంభం కాగా, గడచిన ఐదేళ్లలో ఇరు దేశాల మధ్య 32బిలియన్ డాలర్ల వ్యాపారం జరిగిందని, 2025నాటికి ఇది 50బిలియన్లకు చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు.

ఈ క్రమంలోనే హైదరాబాద్‌లోని వాణిజ్య మండలి ఇండోనేషియాతో తమ వాణిజ్య సంబంధాలు మరింత బలోపేతం చేసుకుంటుందని విశ్వాసం వ్యక్తంచేశారు.

## అర్ధ శతకాలు బాదిన మార్ష్ హెడ్ ..

# రెండో వన్డేలో 10 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియా విజయం



విశాఖపట్నం: విశాఖపట్నంలో జరిగిన రెండో వన్డేలో ఆస్ట్రేలియా (%ూబర్‌తీఖశ్రీఞఖ%) ఘన విజయం సాధించింద. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో టీమిండియాను 10 వికెట్ల తేడాతో చిత్తుగా ఓడించింది. ఓపెనర్లు మిచెల్ మార్ష్(66) ట్రావిస్ హెడ్ (51) అర్ధ శతకాలతో చెలరేగారు. వీళ్లిద్దరూ టీ20 తరహాలో బ్యాటింగ్ చేయడంతో ఆసీస్ మరో234 బంతులు ఉండగానే టార్గెట్‌ను ఛేదించింది. ఈ విజయంతో 1-1తో వన్డే సిరీస్‌ను సమం చేసింది. సిరీస్ డిసైడర్ అయిన మూడో వన్డే మార్చి 22న చెన్నైలో జరిగనుంది.

తొలి వన్డేలో గెలిచి ఊపు మీదున్న భారత్‌కు షాక్. రెండో వన్డేలో విజయం సాధించి సిరీస్ వశం చేసుకోవాలనుకున్న టీమిండియా ఆశలపై ఆసీస్ నీళ్లు చల్లింది. పేసర్లు స్టార్క్, అబాట్ చెలరేగడంతో భారత్‌ను 117 పరుగులకే కట్టడి చేసిన ఆస్ట్రేలియా.. స్వల్ప లక్ష్యాన్ని ఆడుతూ పాడుతూ ఛేదించింది.

29 బంతుల్లో ఫిఫ్టీ

మొదటి వన్డేలో మెరుపు ఇన్నింగ్స్ ఆడిన ఓపెనర్ మిచెల్ మార్ష్ రెండో వన్డేలోనూ అదే జోరు కొనసాగించాడు. ఎడాపెడా బౌండరీలు కొడుతూ హాఫ్ సెంచరీ సాధించాడు. హార్దిక్ పాండ్యా వేసిన ఎనిమిదో ఓవర్‌లో మూడు సిక్స్‌లు బాది ఫిఫ్టీ పూర్తి చేసుకున్నాడు. దూకుడుగా ఆడిన మార్ష్ 29 బంతుల్లో 5 బౌండరీలు, 5 సిక్స్‌లతో యాభైకి చేరువయ్యాడు. మరో ఓపెనర్ ట్రావిస్ హెడ్ కూడా అర్ధ శతకం కొట్టడంతో ఆస్ట్రేలియా 11 ఓవర్లకే మ్యాచ్ ముగిచింది.

కోహ్లీ, అక్షర్ మాత్రమే

మొదట బ్యాటింగ్ చేసిన టీమిండియా 117 పరుగులకు ఆలౌట్ అయింది. స్వదేశంలో మూడో అత్యల్ప స్కోర్ నమోదు చేసింది. పిచ్ పేస్‌కు అనుకూలించడంతో ఆ జట్టు స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్ చెలరేగిపోయాడు. అతని ధాటికి టాపార్డర్ కుప్పకూలింది. తొలి ఓవర్‌లోనే ఓపెనర్ శుభ్‌మన్ గిల్(0)ను ఔట్ చేసిన అతను ఆ తర్వాత ఒకే ఓవర్‌లో రోహిత్ శర్మ(13), సూర్యకుమార్ యాదవ్(0)ను ఎల్బీగా వెనక్కి పంపాడు. కేఎల్ రాహుల్(9)ను కూడా ఔట్ చేసి భారత్‌ను ఒత్తిడిలోకి నెట్టాడు. కుదురుకున్న విరాట్ కోహ్లీ (31) ని ఎల్లిస్ ఎల్బీగా ఔట్ చేశాడు. అప్పటికి భారత్ స్కోర్.. 71/6.

ఒక దశలో 100 పరుగుల లోపే ఆలౌట్ అయ్యేలా కనిపించింది. కానీ, రవీంద్ర జడేజా (16), అక్షర్ పటేల్ (29) వికెట్ల పతనాన్ని అడ్డుకున్నారు. ఏడో వికెట్‌కు 20 రన్స్ జోడించారు. సియాన్ అబాట్ ఒకే ఓవర్‌లో కుల్దీప్ యాదవ్ (4), మహమ్మద్ షమీ(0)ని ఔట్ చేశాడు. 26వ ఓవర్ వేసిన స్టార్క్ ఆఖరి బంతికి సిరాజ్‌ను బౌల్డ్ చేయడంతో ఇండియా ఇన్నింగ్స్ ముగిసింది. ఆసీస్ బౌలర్లలో సియాన్ అబాట్ మూడు, నాథన్ ఎల్లిస్ రెండేసి వికెట్లు తీశారు.

# టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజ్ కి బాధ్యుడైన మంత్రి కేటీఆర్ ని తక్షణమే బర్తరఫ్ చేయాలి

## ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించిన పోలీసులు

హైదరాబాద్, మార్చి 19 ప్రజా పాలన ప్రతినిది: టిఎస్పిఎస్సి పేపర్ లీకేజీ ఘటన నీ నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ముద్దుబిడ్డ మల్ రెడ్డి రంగారెడ్డి ఆదేశాల మేరకు ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పేపర్ లీకేజీ దోషులను శిక్షించాలని దానికి బాధ్యుడైన మంత్రి కేటీఆర్ ను తక్షణమే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ,అంబేద్కర్ చౌరస్తాలో మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మతో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున నిరసన తెలుపడం జరిగింది. అనంతరం కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి హాజరైన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ...



పేపర్ లీకేజీ వ్యవహారంలో మంత్రి కేటీఆర్ పిఏ తిరుపతి పాత్ర ఉందని ఇంటి దొంగలు బయటపడతారని కేటీఆర్ హడావుడిగా బయటకు వచ్చి బరితెగించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మంత్రి కేటీఆర్ గారికి ఏమాత్రం విశ్వాసం ఉన్న తన మంత్రి పదవికి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కల్వకుంట్ల కుటుంబం తెలంగాణలో నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుకుంటుందని అట్టి కుటుంబాన్ని తరిమి కొట్టాల్సిన బాధ్యత నిరుద్యోగులపై ఉందని తెలియజేశారు. ఈ సందర్భంగా గవర్నర్ చొరవ తీసుకొని మంత్రి కేటీఆర్ ను బర్తరఫ్ చేయాలని,ఇట్టి లీకేజ్ ఘటనపై సిబిఐతో ఎంక్వయిరీ చేయించాలని తెలియజేశారు. టీఎస్పీఎస్సీ కమిషన్ నీ సైతం కల్వకుంట్ల కుటుంబానికి రాబడి కమిషన్ గా మార్చారని ఎద్దేవా చేశారు..ఈ సందర్భంగా శాంతియుతంగా ధర్నా చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులను అరెస్టు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంకాల దాసు..పట్టణ అధ్యక్షులు ఆకుల ఆనంద్..కౌన్సిలర్ పంది శంకరయ్య..తోపాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొండ్రు ప్రవీణ్ కుమార్..మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్.. తాళ్ల బాలశివుడు గౌడ్..బోసుపల్లి వీరేష్ కుమార్ ..లక్కరాజు ప్రశాంత్ కుమార్.. మంకాల కరుణాకర్..ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు నందకిషోర్.. కార్తీక్..కొత్తకురుమ కుమార్.. దొంతరమొలి రాజు రవి నాయి బ్రాహ్మణ..జలమోని వెంకటేష్..పంది యాదయ్య..పోచారం శివ.. కిరణ్..మహేష్..జమాల్ పూర్ శ్యామ్..సాయితేజ..నరసింహాలి తోపాటు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పెద్దబీరవల్లిలో వీధి కుక్కల దాడి.. ఓ వ్యక్తికి గాయాలు



బోనకల్, మార్చి 19 ప్రజా పాలన ప్రతినిధి:మండలంలో వీధి కుక్కలు వీరంగం సృష్టిస్తున్నాయి. చిన్నారులు, పెద్దలు అనే తేడా లేకుండా వారిపై విచక్షణా రహితంగా దాడి చేసి తీవ్రంగా గాయపరుస్తున్నాయి. దీంతో ప్రజలు బయటికి వెళ్లాలంటే వణికిపోతున్నారు. తాజాగా పెద్దబీరవల్లి గ్రామంలో ఆదివారం ఉదయం చట్టు వేంకటేశ్వర్లు అనే రైతు పని మీద వెళ్తున్న క్రమంలో అతనీపై ఓ కుక్క దాడి చేసి కరిచింది. దీంతో అతనికిగాయాలయ్యాయి. గ్రామంలో ఇదే కుక్క రెండవసారి పలువురిని గాయపరిచినట్లు స్థానికులు తెలుపుతున్నారు. ముఖ్యంగా పిల్లల్ని ఆడుకోడానికి పంపించాలన్నా భయపడి పోతున్నామన్నారు. కుక్కల నియంత్రణపై గ్రామ సర్పంచ్, మండల ఉన్నత అధికారులూ చొరవ తీసుకోవాలని తమని రక్షించాలని వారు కోరుతున్నారు.

# ఏనుగు సంగీతారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన బస్సు షెల్టర్ను ప్రారంభించిన విశ్రాంత కలెక్టర్ ఎం వి రెడ్డి ఐఏఎస్





మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ ప్రజా పాలన ప్రతినిధి ఘట్కేసర్ మండల ఔషపూర్ గ్రామంలో నేషనల్ హైవే 163 ప్రక్కన ఏనుగు సంగీతారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన బస్సు షెల్టర్ను ప్రారంభించిన విశ్రాంత కలెక్టర్ ఎం వి రెడ్డి ఐఏఎస్

ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైఎస్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో గత ఎనిమిది సంవత్సరాల నుండి ఈ గ్రామంలో మరియు ఘట్కేసర్ మండలంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కరోనా సమయములో ప్రజలకు అందించిన సేవలు మరువలేమని ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు వారిని అభినందిస్తున్నానని ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేయాలని ఆశిస్తున్నాను అని అన్నారు

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏనుగు కావేరి మచ్చేందర్ రెడ్డి గ్రామపంచాయతీ వార్డు సభ్యులు ఎంపీటీసీ శోభా దామోదర్ రెడ్డి నాయకులు కాలేరు రామోజీ, ఫిలిం డైరెక్టర్ మహిపాల్ రెడ్డి లక్ష్మారెడ్డి , కంచర్ల వెంకట్ రెడ్డి ,జయశ్రీ, చిలకమర్రి మహేష్ ,రాము, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దాతలు వితరణ దుస్తులు, పలువురికి పంపిణి, పలుప్రాంతాలకు ఎగుమతి

మధిర , మార్చి 19 ప్రజా పాలన ప్రతినిధి: మధిర ఆదివారం పట్టణంలో ప్రముఖ సామాజిక సేవకులు (లంకా సేవా ఫౌండేషన్ నిర్వహకులు) లంకా కొండయ్య బృందం నిర్వహిస్తున్న మహాత్మాగాంధీ ఉచిత పాత బట్టలు కేంద్రం నుండి వివధ దాతలు అందించిన పాత బట్టలను వివిధ ప్రాంతాల్లో ఉన్న అభాగ్యులకి నిరుపేద లకు గిరిజనులకు వివధా ఆశ్రమంలకు తెలంగాణ ఆంధ్రప్రదేశ్ లో వున్న వారికి ఈ వారం లో పంపిన ట్లుకొండ య్య తెలిపి నారు మైలవరం మండలం పొందుగుల భద్రాచలం కొత్తగూడెం పాల్వంచ ప్రాంతంల్లో గోత్తి కోయలుకు మరియు చత్తీస్ ఘడ్ బోర్వెల్ కూలీలకు అదేవిదంగా RK ఫౌండేషన్ ఆశ్రమంనకు విజయవాడ లో ఓ NGO కార్యకర్తలకు అందించటం జరిగింది అని కొండయ్య వివరించారు.





అదేవిధంగా ఈ రోజు స్వర్గయ కోనా గోపాలకృష్ణ గారి భార్య కోనా రాజకుమారి కుమారుడు కోనా వంశీ వారి ఇంటిలో వున్న అదనపు దుస్తులు ఆదివారం ఉదయం లంకా కొండయ్య గారికి అందించినారు. మరో దాత విశ్రాంత ఉపాధ్యాయులు యల్లమందల నాగేశ్వరావు గారి కుటుంబ దుస్తులు కొండయ్య కు అందించినారు. ఇలా ప్రతి ఒక్కరు దాన గుణం కలిగి ఎదుటి వారికి సహాయం చేయాలి అని వారు సూచించారు.

ఈ కార్యక్రమంలో వాలంటీర్ లు సన్నీ శ్యామ్ పండు, నరెంద్ర, గోపి పాల్గొన్నారు.

# టీఎస్పీఎస్సీ పేపర్ లీక్ నిరసిస్తూ కాంగ్రెస్ శ్రేణుల రాస్తారోకో

శంకరపట్నం మార్చి 19ప్రజాపాలన రిపోర్టర్: టిఎస్పిఎస్సి పేపర్ లీక్ వ్యవహారాన్ని నిరసిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ ఆదేశాల మేరకు శంకరపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపగోని బసవయ్య గౌడ్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జాతీయ రహదారిపై రాస్తారోకో చేశారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ, రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ హాజరై పార్టీ శ్రేణులతో కలిసి జాతీయ రహదారిపై ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. అనంతరం బైఠాయించి వాహనాల రాకపోకలను నిలువరించారు. ఇంతలో పోలీసులు చేరుకుని నాయకులతో చర్చించి, రాకపోకలకు కలిగిన అంతరాయాన్ని తొలగించారు. అనంతరం డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ టీఎస్పీఎస్సీ పేపర్ లీక్ లో దోషులు ఎంతటి వారైనా వారిని శిక్షించాలని డిమాండ్ చేశారు. గతంలో ఇంటర్ బోర్డు పరీక్షల్లో జరిగిన తప్పుల వల్ల 30 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని, ఎంసెట్ పేపర్ లీక్ చేసిన దోషులను ఇప్పటివరకు శిక్షించలేదని గుర్తు చేశారు. టీఎస్పీఎస్సీ బోర్డు నిర్వాహకులపై సిబిఐ తో విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మంత్రి మల్లారెడ్డి దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ సుభాష్ నాయక్

వేంకటపల్లి, మార్చి20 (ప్రజాపాలన ప్రతినిధి) రాష్ట్ర కార్మిక ఉపాధికల్పనా శాఖ మాత్యులు చామకూర మల్లారెడ్డి దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన



పీర్జాదిగూడ కార్పొరేషన్ 2వ డివిజన్ కార్పొరేటర్ కేతావత్ సుభాష్ నాయక్, డివిజన్ అధ్యక్షులు, పగడాల బాలరాజ్ , బీఆర్ఎస్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సురేందర్ రెడ్డి, బిసి సెల్ అధ్యక్షులు శంకర చారి, సినియర్ నాయకులు బి. మల్లేష్.

# ఉచిత మెగా వైద్యశిబిరం విజయవంతం

## 600 మందికి వైద్యపరీక్షలు, మందులు పంపిణి



బోనకల్, మార్చి 19 ప్రజా పాలన ప్రతినిధి:మండలంలోని ముష్టికుంట్ల గ్రామంలో ఆదివారం కొంగర రామయ్య-నాగరత్నం, రవికుమార్ జ్ఞాపకార్థం సంకల్ప సీస్టార్ హాస్పిటల్ ఆద్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్యశిబిరం విజయవంతమైంది. ఈ వైద్యశిబిరాన్ని ఎంపీటీసి పిల్లలమర్రి మహేశ్వరి ప్రారంభించారు. ఈ శిభిరంలోగుండె, కిడ్నీ, కీళ్ళ నొప్పులు, షుగర్, బీపీ, క్యాన్సర్లకు సంబందించి నిపుణులైన వైద్యులు డాక్టర్

గంగరాజు,వంశీ సీతారాం చైతన్య రాకేష్, డాక్టర్ అవిర్రెడ్డి వైద్యపరీక్షలు నిర్వహించి. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 600 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి రూ. 2 లక్షలువిలువ చేసే మందులను అందజేవారు. డాక్టర్ రాకేష్ సొంత గ్రామం కావడంతో పేద ప్రజలకు ఉచితంగా వైద్యం అందించాలనే సంకల్పంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు

తెలిపారు. ఆపరేషన్ అవసరమైన వారికి తమ హాస్పిటల్లో రాయితీపై ఆపరేషన్లుచేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాంపు నిర్వాహకులు కొంగర

వెంకటనారాయణ, పూర్ణచంద్రరావు, డాక్టర్ హసన్ నాయకులు బంధంనాగేశ్వరావు, పిల్లలమర్రి నాగేశ్వరావు, బందం శ్రీను, జక్కా నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.




జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
సోమవారం 20, మార్చి 2023

# చరిత్ర విస్మరించిన తొలి సత్యాగ్రహం

భారతదేశ చరిత్రలో రెండు సత్యాగ్రహాలు జరిగాయి, దురదృష్టవశాత్తు వాటిలో ఒక సత్యాగ్రహం మాత్రమే ప్రసిద్ధి పొందింది. అది మాత్రమే పుస్తకాల్లోకి పాఠంగా చేరింది. అదే గాంధీజీ ముందుండి నడిపించిన ఉప్పుసత్యాగ్రహం. 'సహజ వనరైన ఉప్పు ఉత్పత్తిపై పన్నువేయడం అమానుషం' అని ఆనాడు ఆ తిరుగుబాటుకు గాంధీ శ్రీకారం చుట్టారు. అచ్చంగా అలాంటి మానవ హక్కులపైనే, మూడేళ్లు ముందుగానే, జీవనాధారమైన నీటిని కొన్ని సమూహాలకు, (అంటరాని సమూహాలుగా ముద్రవేసి) దూరంచేసిన దురాగతంపై ఆ కులాలు చేసిన సత్యాగ్రహాన్ని మాత్రం భారతీయ చరిత్రకారులు విస్మరించారు. అదే మహద్ చెరువు నీటిని తాగే హక్కుకోసం దళితజాతులకు బాసటగా, బాబాసాహెబ్ అంబేద్కర్ ముందుండి నడిపించిన మహద్ సత్యాగ్రహం. 1927 మార్చి 20న, మూడువేల మంది అంటరాని వాళ్ళను వెంట బెట్టుకొట్టుకొని రాయగఢ్ జిల్లాలో ఉన్న మహద్ అనే ఊరిలోగల చావ్‌దార్ చెరువుకు అంబేద్కర్ వెళ్లారు. ఆ రోజుల్లో దళితులను అంటరానివాళ్లుగా చూసేవారు. వారి ఉనికి సైతం పరిసరాలను మైలపరుస్తుందని మూతికి ముంత, మొలకు చీపురు కట్టించి అవమానపరిచిన సమాజం అప్పటిది. కనీసం ప్రాణం నిలిపే మంచినీటిపై కూడా వారికి హక్కులివ్వని వివక్షాపూరిత సమాజం ఆనాటిది. అలాంటి రోజుల్లో బాబాసాహెబ్ ఈ ఉద్యమానికి రూపకల్పన చేశారు. ఊరేగింపుగా చావ్‌దార్ చెరువుకు వెళ్లి, అందులో దిగి, ఆ నీటిని తాగడం ద్వారా, ఆ నీటిపై తమకూ హక్కుందని తెలియజేసారు. ఆ వెంటనే ఆయన వెంటవున్న అనేకులు చెరువులో దిగి నీటిని తాగి, పాత్రల్లో నింపుకొని ఇళ్లకు తీసుకెళ్లారు. పెద్ద అలజడి రేగింది. ఆధిపత్య కులస్తులు దాడులకు దిగారు. తరువాత, గో మూత్రం, ఆవుపాలు, పెరుగు, ఆవునెయ్యి, ఆవుపేడ రంగరించి, ఆ మిశ్రమాన్ని 108 కుండలలో సేకరించి చెరువులో వేదమంత్రాల నడుమ గుమ్మరించి అది శుద్ధి అయినట్టు ప్రకటించారు. అంబేద్కర్, స్వీయ కథగా పరిగణించదగ్గ 'వెయిటింగ్ ఫర్ ద వీసా' అనే పుస్తకంలో నీరు పుట్టక పస్తులున్న తన చిన్ననాటి ఉదంతం నొకదాన్ని ఆయన గుర్తుచేసుకున్నారు. చిన్నప్పుడు వేరే ఊరిలో పనిచేస్తున్న తండ్రిని కలవడానికి తన సోదరులతో ఆయన బయలుదేరారు. వీళ్ళు అంటరానివారని తెలుసుకున్న గుర్రపు బగ్గీ సొంతదారు వారిని బండి దించేశాడు. అతడ్ని బతిమాలి, తామే బండితోలేలా ఎక్కువ డబ్బులిచ్చి ఒప్పించి, రోజంతా ఎండలో బండితోలి, ఆకలయ్యి తిందామని కూర్చున్నప్పుడు, గ్రామస్తులు వీళ్లకు నీళ్లు ఇవ్వలేదు! తినడానికి భోజనం ఉండీ పస్తులు పడుకోవాల్సొచ్చిన రోజులు తనను చాలా ఆలోచనలోకి నెట్టాయనీ, అంటరానితనం ఎంత అమానుషమైనదో తనకు అప్పుడు అర్థమైందనీ అంబేద్కర్ ఆ పుస్తకంలో పేర్కొన్నారు. మహద్ సత్యాగ్రహాన్ని నిర్వహిస్తూ ఆ ఉద్యమంలో ప్రముఖంగా పాల్గొన్న అంటరాని స్త్రీలనుద్దేశించి అంబేద్కర్ ఇలా చెప్పారు: 'కులాన్ని ప్రతిబింబించే ఏ విధమైన ఆభరణాలూ ఇకపై మీరు ధరించవద్దు. వాటిని బహిష్కరించండి. (అప్పట్లో కొన్ని లోహాలతో చేసిన కడియాలు, గాజులు లాంటి ఆభరణాలు కేవలం అంటరాని స్త్రీలకు పరిమితంగా ఉండేవి.) ఇతర కులాల స్త్రీల మాదిరిగానే మీరు దుస్తులు ధరించడం నేర్చుకోండి. పస్తులున్నాసరే, చక్కగా ఉతికిన దుస్తులు ధరించి, శుభ్రంగా కనపడండి. పేదరికం మనతో ఎప్పుడూ ఉన్నది, దానికి లొంగిపోకండి'. అంబేద్కర్‌ను అనుసరించిన వారిలో ఆధిపత్యకులాల స్త్రీలూ ఉన్నారు. నిజానికి అప్పుడు సామాజిక చైతన్యం వారికే ఎక్కువగా ఉండింది. వారిలో లక్ష్మీబాయి టిప్నిస్, ఇందిరాబాయి చిత్రే అనే యువతులు ముందుకొచ్చి, దళిత స్త్రీలకు తమలాగా చీరకట్టుకోవడం నేర్పారు. అప్పటిదాకా వారిని ఇతర కులాల స్త్రీల మాదిరిగా కాళ్ళు కనపడకుండా వస్త్రధారణ చేసుకోనివ్వలేదు ఈ కులసమాజం. బాబాసాహెబ్ కోరిన సమాజం వివక్ష జాడలు లేని సమానత్వ సమాజం. భారతీయులందరూ సమాన హక్కులతో, హాయిగా బ్రతకాలని ఆయన ఆకాంక్షించారు. భారతదేశంలో చట్టాలున్నాయి, ఆ చట్టాలు నిజానికి అందరికీ సమాన హక్కులు ప్రవచించాయి. 1923 ఆగస్టులో బాంబే లేజిస్లేటివ్ కౌన్సిల్ 'దళితులందరూ అన్ని ప్రభుత్వ స్థలాలనూ, చెరువులనూ ఇతరులతో సమానంగా వాడుకోవచ్చని' ఒక తీర్మానం చేసింది. అలాగే 1924 జనవరిలో ఇలాంటి తీర్మానమే మహద్ మున్సిపల్ కౌన్సిల్ సైతం చేసింది. కానీ సవర్ణ హిందువులు నిరసనలకు దిగడంతో అది కార్యరూపం దాల్చలేదు. మహద్‌లో ఈ సత్యాగ్రహం చేయడానికి కొందరు ఆధిపత్య కులాల వ్యక్తులు కూడా సహకరించారు. మహద్ మున్సిపల్ ప్రెసిడెంట్ సురేంద్ర టిప్నిస్ వారిలో ముఖ్యులు. ఆయనే అంబేద్కర్‌ను ఈ ఉద్యమానికి నాయకత్వం వహించాల్సిందిగా ఆహ్వానించారు. ఆ విధంగా ఒక చరిత్రాత్మక ఘట్టానికి తెరలేచింది. సహజ వనరైన నీటిపై కూడా తమ ఆధిపత్యాన్ని ప్రదర్శించి, సాటి మనుషులను బానిసలుగా చూసిన సమాజపు తీరును సవాలు చేస్తూ బాబాసాహెబ్ చూపిన తెగువ, చొరవ అద్వితీయం. దళితుల, స్త్రీల హక్కులూ మానవ హక్కులే అని అంబేద్కర్ అనేక మంది అభ్యుదయవాదుల కంటే ముందే నినదించారు. ఆ హక్కులను చట్టాలుగా, రాజ్యాంగబద్ధంగా బాధితులకు అందించడంలో ఆయన కృషి, నిబద్ధత యావత్ ప్రపంచానికే అనుసరణీయం. కులాల పేరిట సాటి మనుషుల్ని హీనంగా చూడడం అనాగరికమని, దళితేతర సమాజం గ్రహించి దళితులను అక్కున చేర్చుకోవాల్సిన అవసరం ఉన్నదని మహద్ సత్యాగ్రహం స్పష్టం చేసింది.

# పారిస్ కమ్యూన్ : ఒక గమనం! ఒక గమ్యం!




పారిస్ కమ్యూనా..! ఏంటది..? కథా...? సినిమానా..? నవలా..? ఏదీ కాదు. 1871 మార్చి 18న పారిస్ కార్మికవర్గం మానవజాతి చరిత్ర పుస్తకంలో రాసిన ఒక అజరామర ఉదంతం. పెట్టుబడిదారీ వ్యవస్థ 17, 18 శతాబ్దాలలో ఐరోపా ఖండం, అమెరికాలలో వేళ్లానికుని ప్రపంచాన్ని ఆవహించడానికి ఉద్రూతలూగుతున్న రోజులవి. ఫ్రాన్స్ దేశంలో 1789లో సాగిన పెట్టుబడిదారీ విప్లవం (పారిశ్రామిక విప్లవం) ప్రపంచం మొత్తాన్ని ప్రభావితం చేసింది. కారణం తరతరాల పురాతన సమాజాలను ముఖ్యంగా నాటి రాచరిక పాలనను ఆ దేశ పెట్టుబడిదారీ వర్గం అత్యంత హింసాత్మకంగా కూలదోసి ఆధునిక రాజ్య స్థాపన చేసింది. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం నినాదాలు మిన్నుముట్టాయి. అయితే కొద్ది దశాబ్ధాలలోనే పెట్టుబడిదారీ వ్యవస్థ క్రూరత్వం ప్రపంచానికి తెలియవచ్చింది. ఐరోపా ఖండంలోనే ఈ వ్యవస్థకు వ్యతిరేకంగా ఈ వ్యవస్థే సృష్టించిన కార్మికవర్గం తిరుగుబాట్లు ప్రారంభించింది. కారల్ మార్క్స్, ఫ్రెడరిక్ ఏంగెల్స్‌ల నాయకత్వాన కమ్యూనిస్టు లీగ్ (1847) ఏర్పడింది. మొదటి అంతర్జాతీయ కార్మిక సంస్థ 1864లో ఏర్పడింది. మార్క్స్, ఏంగెల్స్‌లు 1848లో 'కమ్యూనిస్టు ప్రణాళిక' విడుదల చేశారు. ఈ క్రమంలో అదే ఫ్రాన్స్ దేశంలో కార్మికవర్గం 1871లో స్వతంత్రంగా పారిస్ నగరంలో అధికారంలోకి వచ్చి 72 రోజులు పరిపాలన సాగించింది. దీనినే "పారిస్ కమ్యూన్" అంటారు. కార్మికవర్గం ఏ పరిస్థితులలో అధికారంలోకి వచ్చింది, అధికారంలోకి వచ్చిన వెనువెంటనే నిమిషం కూడా ఆలస్యం చేయకుండా, క్షణం తీరిక లేకుండా కార్మికవర్గ ప్రభుత్వాన్ని ఎలా నడిపింది, కేవలం 72 రోజులలో ఏమేమి చేయగల్గింది, చివరకు ఎలా కూల్చబడింది... అన్నది నేటి తరానికి ముఖ్యంగా విప్లవ కార్మిక సంస్థలలో పనిచేస్తున్న యువతకు తెలియాలి.

నేడు ప్రపంచ గమనం ఎటుంది?

ఆధునిక రచయితలందరూ పెట్టుబడిదారీ వ్యవస్థ ఒక సాంఘిక వ్యవస్థగా అది పుట్టిన తరువాత ఎన్నడూ లేనంత బలహీనమైన స్థితికి చేరుకుంది అని రాస్తున్నారు. ఆర్థిక మాంద్యం, మానవ చరిత్రలో ఎన్నడూ లేనంత తీవ్రమైన ఆర్థిక అసమానతలు, వీటికి తోడు నిరుద్యోగం, ఉపాధి లేమి, పేదరికం, ఆకలి, అనారోగ్యం, పర్యావరణ వినాశనం... నేటి పెట్టుబడిదారీ ప్రపంచం ప్రధాన లక్షణాలుగా ఉన్నాయి. ''మానవాళి తనకంటూ ఓ మంచి భవిష్యత్తు కావాలనుకుంటే ప్రస్తుత వ్యవస్థని కొనసాగనివ్వకూడదు. ఒక వేళ దీనిపైనే మూడవ సహస్రాబ్ధిని నిర్మించాలనుకుంటే విఫలం అవుతాము. చివరకు మిగిలేది ఓ చీకటి సమాజమే'' అని ప్రముఖ చరిత్రకారుడు ఎరిక్ హాబ్స్‌బామ్ తేల్చి చెప్పాడు. కారల్ మార్క్స్, ఏంగెల్స్‌లు కమ్యూనిస్టు ప్రణాళికలో చెప్పినట్లు నేడు మునుపెన్నటికన్నా ప్రపంచం ఎక్కడికి చేరుకుందంటే సమాజాన్ని విప్లవాత్మకంగా పునర్ నిర్మించడమా? లేక పోటీపడుతున్న వర్గాలన్నీ సమిష్టిగా నాశనం అవటమా? అన్న దశకు చేరుకున్నాయి అనిపిస్తుంది.

పారిస్ కమ్యూన్ పిలుపు

తాను చెప్పిన ప్రజాస్వామ్యం, సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం, అందరికీ సుఖవంతమైన జీవితం, ఆధునిక ప్రగతిశీల భావాలు, శాస్త్రీయ దృక్పథంపై ఆధారపడ్డ సమాజాన్ని నిర్మిస్తాం అని నమ్మబలికిన పెట్టుబడిదారీ వ్యవస్థ పుట్టిన 100 ఏళ్లలోనే అవన్నీ దానికి సాధ్యం కాదని, ఆ పని విప్లవ కార్మికవర్గం మాత్రమే చేయగలదని 1871 లోనే పారిస్ కమ్యూన్ చేసి చూపించింది. మానవ చరిత్రలో మొట్టమొదటసారి కార్మిక వర్గం మాత్రమే ప్రజాస్వామ్యం కోసం జరిగే పోరాటాన్ని సమసమాజం కోసం జరిగే పోరాటంగా మలచగలదని నిరూపించింది. 1871 మార్చి 18న ప్యారిస్ నగర కార్మికులు ఆ నగరం నుండి పెట్టుబడిదారులను తరిమేసి అధికారం చేపట్టారు. పది రోజుల తర్వాత మార్చి 28న ప్యారిస్ కమ్యూన్, కార్మిక ప్రభుత్వాన్ని, తొలి కార్మిక రాజ్యాన్ని స్థాపించారు. ఈ విప్లవం పెట్టుబడిదారీ ప్రపంచంలో ప్రకంపనలు సృష్టించింది. కారణం అవి క్రూరమైన మూఢ, మత విశ్వాసాలకు రూపాలుగా ఉన్న భూస్వామ్య రాచరిక పాలనను అంతం చేసిన పెట్టుబడిదారీ వ్యవస్థ ప్రపంచమంతా విస్తరిస్తున్న రోజులు. ప్రజాస్వామ్యం, గణతంత్రం, లౌకికతత్వం, హేతువాదం, శాస్త్రీయ దృక్పథాల ఆధారంగా తన పరిపాలన ఉంటుందని పెట్టుబడిదారీ పాలకులు పెద్ద ఎత్తున ప్రచారం చేసుకుంటున్న రోజులు. అయితే అప్పటికే మార్క్స్, ఏంగెల్స్‌ల నాయకత్వాన ప్రారంభమైన మొదటి ఇంటర్నేషనల్ పెట్టుబడిదారీ దేశాల (జర్మనీ, ఫ్రాన్స్, అమెరికా, ఇంగ్లాండ్, బెల్జియం తదితర) అన్నింటా కార్మిక వర్గాన్ని పోరాటాలవైపు కూడగడుతున్నారు. పెట్టుబడిదారీ వ్యవస్థ బండారాన్ని బైటపెట్టి, దాన్ని కూల్చగలిగిన ఏకైక శక్తి కార్మిక వర్గమని, అది నిర్వహించాల్సిన చారిత్రక పాత్ర గురించి మార్క్స్, ఏంగెల్స్‌లు సిద్ధాంతం రూపొందించారు. కార్మికవర్గ విప్లవ సిద్ధాంతం–మార్క్సిజం కార్మిక వర్గంలో ప్రభావం కలుగ జేస్తున్నది. ఈ నేపథ్యంలో అనివార్యంగా వచ్చిన అవకాశాన్ని పారిస్ కార్మిక వర్గం అందిపుచ్చుకున్నది. జర్మనీతో సాగిన యుద్ధంలో ఫ్రాన్స్ ప్రభువు నెపోలియన్ 1870లో చేతులెత్తేశాడు. ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాన్ని స్థాపిస్తామని ప్రగల్భాలు పలికిన ఫ్రెంచి పెట్టుబడిదారులు చతికిలబడిపోయారు. జర్మన్ సైన్యాలు ఫ్రాన్స్ రాజధాని పారిస్ నగరాన్ని (ఇందులో 20 జిల్లాలు ఉంటాయి) చుట్టుముట్టాయి. ఈ పరిస్థితులలో పారిస్ కార్మికులు ఎదురు తిరిగారు. పెట్టుబడిదారులను తరిమేశారు. పారిస్ నగరాన్ని తమ చేతుల్లోకి తీసుకున్నారు. వెనువెంటనే తమది సోషల్ గణతంత్ర రాజ్యంగా ఉంటుందని ప్రకటించారు. దిమ్మ తిరిగిపోయిన ఫ్రెంచి పెట్టుబడిదారీవర్గం జర్మన్ ప్రభుత్వంతో, ఆ దేశ దోపిడీదారులతో నిస్సిగ్గుగా ఒప్పందం చేసుకొని వారి సైన్యం సహకారంతో పారిస్ నగరంపై తీవ్రమైన దాడి చేసి 72 రోజుల కార్మిక వర్గ రాజ్యాన్ని పారిస్ కమ్యూన్‌ని రక్తపుటేరుల్లో ముంచెత్తింది. సుమారు 40,000 మంది కమ్యూనార్డ్స్‌ని కాల్చిచంపారు. కొన్ని వేలమంది విదేశాలకు వెళ్లిపోవాల్సి వచ్చింది. జైళ్లు కమ్యూన్ కార్యకర్తలతో నిండిపోయాయి. పెట్టుబడిదారీ దేశాల పాలకులందరికీ మొదటి ఇంటర్నేషనల్‌ని నాశనం చేయాలని, అందుకు వారి దేశాల్లో ఉన్న ఇంటర్నేషనల్ నాయకుల్ని వేటాడి అంతం చేయమని పిలుపులు వెలువడ్డాయి. బూర్జువా పత్రికలు కమ్యూన్‌పై విషం చిమ్మే రాతలు రాశాయి.

ప్యారిస్ కమ్యూన్ పాలన

మార్చి 18 విప్లవం జయప్రదం కాగానే కార్మిక వర్గం నగరంలో ఎన్నికలు నిర్వహించింది. ప్రజా ప్రతినిధులు కార్మికులకు అందుతున్న (నాటికి ఆరు వేల ఫ్రాంకులు) కనీస వేతనం మాత్రమే తీసుకోవాలని షరతు విధించింది. కమ్యూన్ ఏర్పడగానే మొదటి చట్టం నిరంకుశ పోలీస్, సైన్యం వ్యవస్థలను రద్దు చేసింది. వాటి స్థానంలో శక్తివంతులైన ప్రజలే సైన్యం అని ప్రకటించింది. న్యాయమూర్తులు, ప్రభుత్వ ఉన్నత అధికారులు ఎవరైనా ప్రజలతో ఎన్నుకోబడాల్సిందే. నచ్చకపోతే వారిని దిగిపొమ్మని, తిరిగి వేరే వారిని ఎన్నుకునే హక్కును ప్రజలకు ఇస్తూ చట్టం చేయబడింది. ఫ్రాన్స్ జాతి ఉన్మాదానికి చిహ్నాలుగా ఉన్న రాచరిక ఆనవాళ్లను తొలగించి వేసింది. ప్రజలపై ఉన్న అక్రమ వడ్డీలను రద్దు చేసింది. మూసివేయబడ్డ కారా?నాలను కార్మికుల సహకార సంస్థలకు అప్పగించింది. కారా?నాలలో రాత్రి పనులు నిషేధించింది. కార్మికులపై అపరాధ రుసుం వేసే పద్ధతిని రద్దు చేసింది. విప్లవాత్మకమైన మరో నిర్ణయం ఏమంటే మతాన్ని, రాజ్యాన్ని విడగొట్టడం. లౌకిక విద్యను మాత్రమే బోధించాలని, మత విషయాలు పాఠ్యాంశాలలో ఉండరాదని చట్టం చేయడం. నిజమైన ప్రజాస్వామ్య వ్యవస్థను రూపొందించింది. ఆ విధంగా కమ్యూన్ ఏవో కొన్ని సంకుచిత జాతీయ లక్ష్యాల కోసం కాకుండా మొత్తం అణగారిన శ్రామిక జనబాహుళ్యం కోసం నిలబడింది. పోరాడింది. పోరాడుతూనే నేలకొరిగింది. విఫలమైనప్పటికీ ఇటువంటి మహత్తర పోరాటాలను కార్మిక వర్గం చేస్తూనే ఉండాలి. "కొన్ని నిరాశా సందర్భాలలో కూడా అవకాశం ఉండదని తెలిసినప్పటికీ జరిగే పోరాటాలు ప్రజానీకాన్ని భవిష్యత్ పోరాటాలకు సన్నద్ధం చేయడానికి పాఠశాలలుగా ఉపయోగపడతాయని" అన్నాడు లెనిన్. కారల్ మార్క్స్ చెప్పినట్లు..."ప్యారిస్ కమ్యూన్ లక్ష్యాలు కార్మిక వర్గం విముక్తి చెందేవరకు చరిత్రలో మరలా మరలా ముందుకు వస్తూనే ఉంటాయి" అని గుర్తుంచుకోవాలి. నిజం. ఇప్పుడు మరలా ప్యారిస్ కమ్యూన్‌ని ముందుకు తెద్దాం. సాధించుకుందాం సోషలిస్టు వ్యవస్థని.

## చిన్న బిందువు

బురద మడుల్లో ఆడపడుచులు
చందమామల నడుముల్ని వంచి
వరినాట్లకు పాటల ఊపిర్ని పోస్తుంటే

చివర్లోజి
తియ్యటి పాటలు కాస్తాయనుకున్నా..!
కానీ,
ఎండిన, దిక్కుమాలిన రాకాసి కొమ్మకు
ఉరేసుకున్న దేశం కింద
ఏడుపై వస్తుందని
ఊహించలేకపోయాను!
'ప్రపంచం పెద్ద ప్రశ్నార్థకం
తెగ నలిగిపోతున్న చిన్న బిందువు రైతు'!




పుడమి చేయితో
పచ్చజెండాను నిరంతరం ఊపుతూ
లోకాన్ని కదుపుతూ
కాలం గొంతులో
అన్నం ముద్దై అడ్డుపడుతున్నాడు
నీళ్ళ కోసం
ఆయాసంతో తహతహలాడిపోతున్నాడు
అధిరోహించే ప్రతి పర్వతం
అగ్నిపర్వతమవుతుంది

కార్పొరేట్ల ఫొటోలకు
ఉరితాళ్ళే అందమైన ఫ్రేములు...!
ఏ కొమ్మను చూసినా
గుండెలు తరుక్కుమంటున్నాయి...
రైతు పుడమిని సంతోషంగా
తనివి తీరా వాటేసుకోవాలని పోతే
అక్కడికక్కడే మాయమవుతున్నాడు
ఎండమావై ..!

– శీర్పి చంద్రశేఖర్

## పోలిక

ఎవరు పోల్చారో
పోల్చుకున్నారో మొదటిగా
మనుషుల్ని వెంటాడుతోందది
మనసు మనసునీ మెలి పెడుతోంది
మనసంటూ లేని ఈ పోలిక
మనిషి మనిషికీ పోలిక
ఇంటికి ఇంటికీ పోలిక
ప్రతి అక్షరానికీ
మరో అక్షరంతో
క్షయం కాని పోలిక
కవిత కవితకీ పోలిక
పంక్తి పంక్తికీ పోలిక
కథ కథకీ పోలిక
కవి కవికీ పోలిక
అనవసర అసందర్భ అసహన పోలిక
కార్యకారణం కావ్యకారణం
లేని నిరంకుశ పోలిక
నిష్కారణ పోలిక
తెలుపుకి నలుపుకీ
తేడా తెలిసినా
మళ్ళీ కొత్త పోలిక
మరో మెలిక
పనిదినానికి విశ్రాంతికీ
అవిశ్రాంతంగా ఆవిష్కృతమయ్యే



అర్థంలేని పోలిక
నిద్రపోనివ్వని మేలుకోని
మస్తిష్కంలో ప్రతిదీ పోలికే
ఓ కొలిక్కి ఎప్పుడూ రాలేని
పోలికేక లాంటి నిశ్శబ్ద పోలిక
ఎందుకో మరి
మనిషి బతికున్నంతవరకూ
చంపుతోందీ పోలిక!

– జంధ్యాల రఘుబాబు

# పేపర్ లీక్ వ్యవహారంలో దోషులను కఠినంగా శిక్షించాలని కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం బాధ్యత వహిస్తూ కేటీఆర్ వెంటనే రాజీనామా చేయాలి: అద్దంకి రవికుమార్



మధిర ,మార్చి 19 ప్రజా పాలన ప్రతినిధి:టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, శాసనసభ పక్ష నేత మల్లు భట్టి విక్రమార్క గారి ఆదేశాల మేరకులి

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ లో పేపర్ లీక్ వ్యవహారంపై మధిర మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మధిర పట్టణంలో కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసిన యూత్ కాంగ్రెస్ నాయకులు...

ఈ సందర్భంగా మధిర మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు లిఅద్దంకి రవికుమార్లి మాట్లాడుతూ.....

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ లో వెలుగులోకి వస్తున్న పేపర్ లీకేజి కుంభకోణం వల్ల నేడు తెలంగాణ రాష్ట్రంలో సుమారు 30 లక్షల మంది నిరుద్యోగులు ఈ రోజు తమ విలువైన సమయాన్ని కోల్పోయారని,అందుకు కారణమైన తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ ను వెంటనే విధుల నుండి తప్పించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా నైతిక బాధ్యత వహిస్తూ కేటీఆర్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

ఉజ్వల భవిష్యత్తు ఉన్న యువకులు ఆత్మహత్యలు చేసుకోకుండా,పోరాట స్ఫూర్తితో ఉండాలని, పేపర్ లీకేజి విషయంలో నిందితులను శిక్షించాలని అని. నిరుద్యోగుల విషయంలో న్యాయం జరిగే వరకూ, టిపిసిసి అధ్యక్షులు లిరేవంత్ రెడ్డి,లి శాసనసభ పక్ష నేత లిమల్లు భట్టి విక్రమార్కలి అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇస్తుందని,అదే విధంగా 2024లో నూతన ప్రభుత్వం ఏర్పడగానే ఖాళీగా ఉన్న 2 లక్షల ఉద్యోగాలు వెంటనే భర్తీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ తరపున హామీ ఇవ్వడం జరిగింది అని అన్నారు....

ఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిసూరంశెట్టి కిషోర్లి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు లితుమాటి నవీన్ రెడ్డిలి , మాజీ సర్పంచ్ లికర్నాటి రామారావు,లి ,మండల బీసీ సెల్ అధ్యక్షుడు లిచిలివేరు బుచ్చిరామయ్యాలి ,కిసాన్ సెల్ అధ్యక్షుడు లిదుంప వెంకటేశ్వరరెడ్డి,లి మండల %ర్% సెల్ అధ్యక్షుడు లిబాణావత్ వెంకటరమణ నాయక్లి ఎస్సీ సెల్ అధ్యక్షుడు లిదారా బాలరాజులి,పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు లిబిట్ర ఉద్దండయ్యాలి ,మైనార్టీ సెల్ అధ్యక్షుడు లిజహంగీర్లి , సంపాసాల రామకృష్ణ,పగిడిపల్లి డేవిడ్,కోట డేవిడ్, కళ్యాణ్,పుట్ట వుల్లారావు,ఆదిమూలం శ్రీనివాసరావు,మైలవరపు చక్రి, లియూత్ కాంగ్రెస్ నాయకులులి కొంగల నతీష్, నక్కిటలా కృష్ణారావు,సామినేని కోటేశ్వరరావు, ములుగు బ్రహ్మ, పి శంకర్రావు, ఎస్ కే జమీల్ పాష, మాగంటి జంపయ్య, పి సురేష్, కత్తి పుల్లారావు,భూక్యా రాంబాబు, పుట్టా రవి,ఎస్కే మహేష్, కే మధు, పార్శపు భూపతి, పి కోటేశ్వరరావు, డి కృష్ణ, పగిడిపల్లి కృష్ణారావు, మొదలగువారు పాల్గొన్నారు.

## దశదిన కార్యక్రమంలో పాల్గొన్న యంపిపి జల్లి పల్లి

అశ్వారావుపేట ప్రజాపాలన (ప్రతి నిధి) అశ్వారావుపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండి పుల్లారావు మామగారైన ముళ్ళపూడి



శరభయ్య వర్ధంతి కార్యక్రమంలో పాల్గొనీ వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అశ్వారావుపేట మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి.మండల నాయకులు తాడేపల్లి రవి,నార్ల పాటి రాములు, ములకలపల్లి టి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మోరంపూడి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి



శంకరపట్నం మార్చి 19 ప్రజాపాలన రిపోర్టర్: జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కరీంనగర్ జిల్లా లో జమ్మికుంట, హుజురాబాద్ , వీణవంక, శంకరపట్నం, సైదాపూర్, ప్రాంతాలలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెలమ రెడ్డి రాజిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం శంకరపట్నం మండల కేంద్రము లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన రైతులకు ఎకరానికి 50వేల రూపాయలు ,మొక్కజొన్నకు ఎకరానికి 40 వేల రూపాయలు, కూరగాయలకు ఎకరానికి 60 వేల రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులు వర్షం వల్ల నష్టపోయిన రైతుల వ్యవసాయ భూముల వివరాలు క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించి సమగ్ర సర్వే చేసి వెంటనే ప్రభుత్వానికి పంపించి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇప్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

## కన్నాపూర్లో ఘనంగా పోచమ్మ బోనాలు



శంకరపట్నం మార్చి19 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండల పరిధిలోని కన్నాపూర్ గ్రామంలో గ్రామ దేవత అయిన పోచమ్మ బోనాలు ఆదివారము సర్పంచ్ కాటం వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళలు ఒక్కపొద్దులుండి అందంగా అలంకరించిన బోనాలను డప్పుచప్పుళ్లతో పోచమ్మ ఆలయం చుట్టూ ఊరేగించి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ ఉత్సవాలను తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారని ఆయన తెలిపారు .ఈ కార్యక్రమంలో సహకార సంఘం మెంబర్ కాటం బుచ్చిరెడ్డి, అంబేద్కర్ సంఘం గ్రామ అధ్యక్షుడు దేవునూరి వెంకటేష్ , గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈనెల 27న బోనకల్లో సిపిఐ నియోజకవర్గ విస్తృత కౌన్సిల్ సమావేశం

బోనకల్, మార్చి 19 ప్రజా పాలన ప్రతినిధి:ఈనెల 27న మండల కేంద్రంలో సిపిఐ మధిర నియోజకవర్గ స్థాయి విస్తృత కౌన్సిల్ సమావేశం జరగనున్నట్లు సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు తెలియజేశారు. రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా సిపిఐ తలపెట్టిన ఇంటింటికి సిపిఐ అనే కార్యక్రమం ను జయప్రదం చేయడంతో పాటు



నియోజకవర్గంలోని ప్రజలు ఎదుర్కొంటున్న విస్తృతంగా చర్చించనున్నట్లు అయన తెలిపారు. వైరా ఆనకట్ట కింద బోనకల్ మండలమే చివరి ఆయకట్టు అయినందువలన ప్రతి సంవత్సరం ఎవరి భూములైన ఆళ్ళపాడు, నారాయణపురం, రాయన్నపేట, తదితర భూములు నీరంతా ఎండిపోతున్న విషయమై చర్చించనున్నట్లు ఆయన వివరించారు. ఈ విస్తృత సమావేశానికి సిపిఐ రాష్ట్ర నాయకులతోపాటు జిల్లా కార్యవర్గ కౌన్సిల్ సభ్యులు పాల్గొనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్,మండల నాయకులు ఏలూరి పూర్ణచంద్రావు, వాళ్ళేబోయిన భద్రం, బొమ్మినేని ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## బోడుప్పల్లో వక్ఫ్ బోర్డు బాధితుల 2వ రోజు ఆమరణ నిరాహార దీక్షలు




వేడివల్లి, మార్చి 20 (ప్రజాపాలన ప్రతినిధి) ప్రభుత్వం తప్పిదం వలన బొడుప్పల్ ప్రజలకు వక్ఫ్ బోర్డు పేరుతో జరుగుతున్న అన్యాయం పై వక్ఫ్ బోర్డు బాదితుల జేఏసీ అధ్వర్యంలో చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష 2వ రోజుకు చేరుకుంది. జేఏసీ కమిటీ సభ్యులు బీజేపీ కార్పోరేటర్ కుంభం కిరణ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ కొత్త దుర్గమ్మ, బీజేపీ నగర అధ్యక్షులు గోనె శ్రీనివాస్ దీక్షలో కూర్చున్నారు. వారి ఆరోగ్యం ప్రస్తుతం క్షేమంగానే ఉంది. బాదితుల ఆస్తుల పరిరక్షణ కోసం దీక్షకు ఎటువంటి భంగం కలుగకుండా, వారికి పెద్దసంఖ్యలో మహిళా శక్తి రక్షణ కవచంలా ఉన్నారు. జేఏసీ చేస్తున్న ఆమరణ నిరహార దీక్షకు మద్దతు తెలుపడానికి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే జగ్గా రెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యులు వి హనుమంత్ రావు, మాజీ ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి , వజ్రేష్ యాదవ్, తెలంగాణ విఠల్ , బిజెపి రాష్ట్ర నాయకులు కొంపల్లి మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొత్త కిషోర్ గౌడ్, మేడ్చల్ జిల్లా, బోడుప్పల్ లోని కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులు, టీడీపీ నాయకులు మద్దతు తెలుపారు.

బాధితులకు న్యాయం చేసే వరకు దీక్ష కొనసాగుతుందని, లేకపోతే ప్రాణ త్యాగానికైనా సిద్ధమని వారు వెల్లడించారు. పరిష్కారం చేస్తారా లేక ప్రాణాలు తీస్తారా , ప్రభుత్వం తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైంది.

## జాతరలో దుకాణదరలకు భోజనం ఏర్పాటు చేసిన యం ఎల్ ఏ మెచ్చా



అశ్వారావుపేట ప్రజాపాలన (ప్రతి నిధి) అశ్వారావుపేట మండలం లోని వినాయకపురం గ్రామంలో శ్రీశ్రీశ్రీ చిలకలగండి ముత్యాలమ్మ తల్లి దేవస్థానం నందు ఆదివారం నుండి జాతర ప్రారంభం అయ్యింది. జాతరలో దుకాణాలు ఏర్పాటు చేసుకున్న వారు గత రాత్రి మరియు ఆదివారం ఉదయం పడిన భారీ వర్షానికి వంట సామాగ్రి మొత్తం తాడీచిపోయి వండుకోవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్న విషయం స్థానిక బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న అశ్వారావుపేట యం ఎల్ ఏ మెచ్చా నాగేశ్వరరావు, అక్కడున్న సుమారు 300 మందికి మధ్యాహ్నం భోజనం సదుపాయం ఏర్పాటు చేసి వారి ఆకలిని తీర్చారు.... ఈ సందర్భంగా వారందరికీ భోజనం వడ్డించిన యం ఎల్ ఏ మెచ్చా నాగేశ్వం రావు మేనల్లుడు తాటి ప్రదీప్ చంద్ర, బిర్రం వెంకటేశ్వరరావు, రాజేష్,నంభానివ రావు, అశ్విన్,ప్రసాద్,ఉప్పల నాగు, రామినేని సురేష్,రవి,గడ్డం చిట్టి బాబు,తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నష్టపరిహారం చెల్లించాలి.. తెదేపా అధ్యక్షులు వెంకటేశ్వరరావు..



తల్లాడ, మార్చి 19 (ప్రజాపాలన న్యూస్): గత రెండురోజులుగా అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు కూచిపూడి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆదివారం తల్లాడ మండలంలో అకాల వర్షానికి దెబ్బతిన్న పంట పొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ అకాల వర్షానికి మొక్కజొన్న, మిరప, పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మిర్చి కల్లాల్లో ఉండగా వర్షం నీటికి పూర్తిగా తడిసి ముద్దయ్యాయని పేర్కొన్నారు. మొక్కజొన్న పంట చేతికొచ్చే సమయంలో ఈ వర్షానికి కిందపడి నేల పాలైందన్నారు. రైతులు లక్షలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి నష్ట పోయారన్నారు. తక్షణమే అధికారులు రైతుల పంట పొలాలను పరిశీలించి వారికి ప్రభుత్వం నుండి సాయం అందేలా చూడాలని కోరారు. లేనిపక్షంలో తమ పార్టీ ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో ఆందోళనలు చేస్తామని ఆయన హెచ్చరించారు.

## ఆర్జే మెడికల్, ఫ్యాన్సీ జనరల్ స్టోర్ ను ప్రారంభించిన ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు..

తల్లాడ, మార్చి 19 (ప్రజాపాలన న్యూస్): తల్లాడ పట్టణంలోని కొత్తూరు భద్రయ్య కారంమిల్లు (దుకాణం) ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్జే మెడికల్, ఫ్యాన్సీ అండ్ జనరల్ స్టోర్ ను తల్లాడ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు ఆదివారం ప్రారంభించారు. తల్లాడ మండలంలోని బాలప్పేట



గ్రామానికి చెందిన ప్రముఖ ఆర్ఎంపి వైద్యులు షేక్. ఖాదర్ జానీ ఈ దుకాణాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ వ్యాపార రంగంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అదేవిధంగా పేద ప్రజలకు సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజలకు అండగా ఉండి దినదినాభివృద్ధి చెందాలన్నారు. పట్టణ ప్రజలతో పాటు గ్రామీణ ప్రజలకు ఈ సౌకర్యాన్ని కల్పించిన డాక్టర్ ఖాదర్ జానీని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బాలపేట గ్రామ సర్పంచ్ కోసూరు నరసింహారావు, సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, నిర్వాహకులు ఆర్ఎంపీ వైద్యులు షేక్. జానీ, వివిధ గ్రామాల వ్యాపారవేత్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## తుర్కయాంజల్ కూడలిలో కె.టి.ఆర్ దిష్టి బొమ్మ దహనం

ఇబ్రహీంపట్నం మార్చి తేదీ 19 ప్రజాపాలన ప్రతినిధి తెలంగాణ రాష్ట్రంలో టిఎస్ పీఏసీ పేపర్ లీకేజీ కారణంగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఏనుముల రేవంత్ రెడ్డి అదేశాల మేరకు తుర్కయాంజల్




కూడలిలో మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ ఆధ్వర్యంలో దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టి.పి.సి.సి కార్యదర్శి కొత్తకుర్మ శివకుమార్ విచ్చేసి మాట్లాడుతూ టి.ఆర్.ఎస్ ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుండి ప్రతీ సారి ఏదో ఒక పేపర్ లీకేజీ అవుతుందని దానికి కారణం రాష్ట్ర ముఖ్యమంత్రి కే.సి.ఆర్ మరియు కె.టి.ఆర్ అని మొన్న జరిగిన టి ఎస్ పి ఎస్ సి పేపర్ లీకేజీ కి పూర్తి బాధ్యత వెరీదేనని అలాగే దీనిలో కె.టి.ఆర్ పి.ఏ హస్తం ఉందని తెలిపారు అదే సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి సీఎల్పీ లీడర్ బట్టి విక్రమార్క చేస్తున్న పాద యాత్రకు అశేష ప్రజాదరణ ఉందని రానున్నది కాంగ్రెస్ రాజ్యమేనని తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ కుంట ఉదయ్ ..గోపాల్ రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు కుతూబ్ అలీ,నాయకులు కాకుమాను చెన్నయ్య, రేవల్లి యాదగిరి, భద్రయ్య ,యూత్ నాయకులు గుడ్ల అర్జున్, ఎరుకలి రవి,చెక్క కిషన్,తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో ఇళ్ల పట్టాల పంపిణీకి శ్రీకారం చుట్టనున్న ఎమ్మెల్యే కిషన్ రెడ్డి .

## గౌరెల్లిలో సంక్షేమ, అభివృద్ధి పనుల కోసం 45.96కోట్లు ఖర్చు

ఇబ్రహీంపట్నం మార్చి తేదీ 19 ప్రజాపాలన ప్రతినిధి ప్రగతి నివేదన యాత్రలో భాగంగా 56వ రోజు బీఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీ మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) నిన్న సాయంత్రం అబ్దుల్లాపూర్ మెట్ మండలం, గౌరెల్లి గ్రామంలో గడపగడపకు తిరిగి సీఎం కేసీఆర్ నాయకత్వంలో, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆధ్వర్యలో జరుగుతున్న సంక్షేమ, అభివృద్ధి పనులను వివరిస్తూ.., ప్రజలకు ఇంకా ఎలాంటి సమస్యలు ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు.



అనంతరం గౌరెల్లి గ్రామ చౌరస్తాలో ప్రజలను ఉద్దేశించి మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) మాట్లాడుతూ.. జనవరి 22న యాచారం మండలం, నందివనపర్తి గ్రామంలో ప్రారంభమైన ప్రగతి నివేదన యాత్ర నేటికి 56రోజులు, 91గ్రామాలు, 724కిలోమీటర్లు పూర్తి చేసుకొని పాదయాత్రగా మీగ్రామానికి వచ్చానని అన్నారు. మీగ్రామానికి నేను ఓట్లు అడగడానికి రాలేదు, ఇప్పుడు ఎలాంటి ఎన్నికలు లేవు. ఎమ్మెల్యే కిషన్ రెడ్డి ఒక్కటే విషయం చెప్పారు ప్రజలు మనల్ని నమ్ముకొని గత 3ఎన్నికలలో ఓట్లేసి ఆశీర్వదిస్తున్నారు. కాబట్టి ప్రతి గ్రామానికి వెళ్లి ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నాయో తెలుసుకొని తన దృష్టికి తీసుకురావాలని, వాటిని పరిష్కారిద్దామని అన్నారు.

గత 8సంవత్సరాలుగా సీఎం కేసీఆర్ గారి నాయకత్వంలో ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్రెడ్డి గారి ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరించటానికి.. అదేవిధంగా ప్రజల సమస్యలను తెలుసుకోవటానికే ఈరోజు ప్రగతి నివేదన యాత్రగా గౌరెల్లి గ్రామానికి వచ్చానని బంటి గారు అన్నారు.

ప్రతాపింగారం నుంచి గౌరెల్లి వరకు హెచ్ఆర్డీఏల్ ప్రాజెక్టు ద్వారా మూసీనదిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి సుమారు 35 కోట్లు ఖర్చు చేయబోతున్నారు.

గౌరెల్లి గ్రామంలో బీటీ రోడ్లు, అండర్గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్లు, మిషన్ భగీరథ త్రాగునీటి పైపులైన్, మరియు మిషన్ కాకతీయ ద్వారా చెరువుల మరమ్మత్తు, పూడికతీత.. ఇలా అన్ని అభివృద్ధి కార్యక్రమాల కోసం సుమారు 6.94కోట్లు రూపాయలను ఖర్చు చేస్తుందని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వం, మీగ్రామంలో అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలలో కొన్నింటిని లబ్దిదారుల కోసం చేస్తున్న ఖర్చు వివరాలు..

1. ప్రతినెలా సుమారు 301 మందికి వివిధ రకాల పెన్షన్ల కోసం దాదాపు 6.59లక్షలు
2. రైతుబంధు పథకం ద్వారా సుమారు 510మంది రైతులకు దాదాపు 2.89కోట్లు
3. రైతుభీమా పథకంతో సుమారు 3మంది రైతులకు దాదాపు 15లక్షలు
4. కళ్యాణలక్ష్మీ లేదా షాదీముబారక్ పథకంతో సుమారు 71 మందికి దాదాపు 64.41లక్షలు
5. కేసీఆర్ కిట్లు సుమారు 104మందికి పంపిణీ దాదాపు 15.60 లక్షలు.

## వైరా నియోజకవర్గంలో రామ్ నాయక్ సుడిగాలి పర్యటన..

వైరా,. మార్చి 19 (ప్రజా పాలన న్యూస్): వైరా నియోజకవర్గంలో ఆదివారం వైయస్సార్ తెలంగాణ పార్టీ వైరా కోఆర్డినేటర్ ధర్మసోత్ రామ్ నాయక్ సుడిగాలి పర్యటన చేశారు. వైరా, కొనిజర్ల మండలాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా అష్టగుర్తి, వల్లపురం తాటిపూడి గ్రామాల్లో



ఇటీవల అకాల వర్షాలతో దెబ్బతిన్న మిరప, మొక్కజొన్న పంటలను ఆయన పరిశీలించారు. అనంతరం తల్లాడలో పార్టీ నాయకుడు షేక్ జానీ ఆధ్వర్యంలో ప్రారంభించిన మెడికల్ దుకాణాన్ని సందర్శించి వారితో మాట్లాడారు. అదేవిధంగా తాటిపూడి గ్రామంలో అల్లిక కాటమరాజును పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొనిజర్ల మండలంలో పలు కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షంతో దెబ్బతిన్న పంటలను అధికారులు పరిశీలించి తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులు లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి వర్షాలతో నష్టపోయారని తక్షణమే వారిని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆ పార్టీ నాయకులు ఉన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| నరోత్తమ్‌రెడ్డి | - మేడిపల్లి | - 9346970159 |
| వెంకటస్వామి | - మంచిర్యాల | - 9515048103 |
| ఎం. గైబులు | - వికారాబాద్ | - 9704570475 |
| టి.రాంబాబు | - శేర్లింగంపల్లి | - 6301925113 |
| సత్య కిషోర్ | - అమీర్‌పేట | - 6309723472 |
| బోడ మనోహర్ నంద | - కరీంనగర్ | - 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | - ఖమ్మం | - 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | - మధిర | - 9030821362 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | - మధిర రూరల్ | - 6305269141 |
| సి.మల్లేష్ | - ఇబ్రహీపట్నం | - 9618028334 |
| దుంపాల రాజేష్ | - మేడ్చల్ | - 9000178307 |
| వై.నర్సింహులు | - తాండూరు | - 7207677049 |
| గొట్టె సురేందర్ | - మంచిర్యాల టౌన్ | - 9248528680 |
| ఎన్.బండయ్య | - చేవెళ్ల | - 9959032940 |
| నరేందర్ | - చేవెళ్ల | - 9490148304 |
| ఎం.పరమేష్ | - శంకరపల్లి | - 7989723793 |
| జి.అర్జున్ | - శంకరపట్నం | - 7386777544 |
| ఎం.యాదయ్య | - చేవేళ్ల నియోజకవర్గం | - 8328236516 |
| ఎం.మురళీ | - షాబాద్ | - 9989770468 |
| తల్లాడ బాబురావు | - వైరా | - 9848236015 |
| ఈశ్వర్ రవితేజ పసుపులేటి | - రూరల్ మధిర | - 6305269141 |
| భుక్య శ్రీనివాస్ | - బోనకల్ | - 8688810293 |


## యూత్ జోడో బూత్ జోడో ప్రథమ స్థానం లో చేవెళ్ళ

### -నవపేట్ మండల యూత్ కాంగ్రెస్ గణపురం ప్రసాద్ ఆధ్వర్యంలో

చేవెళ్ల నియోజకవర్గం :ప్రజాపాలన : జాతీయ యువజన కాంగ్రెస్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న యూత్ జోడో బూత్ జోడో కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత రెండు నెలలుగా అన్ని నియోజకవర్గా లలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ టాప్ ఎన్రోలర్స్ లిస్ట్ లో నిన్న సాయంత్రం ప్రకటించింది.ఇందులో టాప్ ఎన్రోలర్ గా నవాబ్ పేట్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గణపురం ప్రసాద్ ఉన్నారు.చేవెళ్ళ నియోజకవర్గంలోని నవాబ్ పేట్ మండలంలో అత్యధికంగా యూత్ జోడో బూత్ జోడో కార్యక్రమాన్ని చేశారు. ఈ కార్యక్రమం ఇంతగా విజయవంతం కావడానికి నవాబ్ పేట్ మండలంలోని వివిధ గ్రామాల సీనియర్ నాయకులు యువజన కాంగ్రెస్ కమిటీ లో సభ్యులు అందరు అని గణపురం ప్రసాద్ అన్నారు. మండల యువజన కాంగ్రెస్ నాయకులు ప్రతి ఒక్కరు వారి వారి బూత్ లలో అద్భుతంగా పనిచేశారు.టీమ్ వర్క్ లేకపోతే ఏదైనా కష్టమే.సహకరించిన మండల యువజన కాంగ్రెస్ కమిటీ లోని ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు.రాబోయే రోజులు చాలా ముఖ్యమైనవి అందరు పార్టీ కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు.వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వం కాబట్టి ప్రతి ఒక్కరు పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.



## తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల నూతన సంఘం ఎన్నిక

### టిపిఎస్ఎ గౌరవ అధ్యక్షుడు ఆర్.నర్సిములు

వికారాబాద్ బ్యూరో 19 మార్చి ప్రజాపాలన : తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల నూతన సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షుడిగా కే రామచంద్రయ్య గౌరవ అధ్యక్షునిగా ఆర్ నర్సింలు ప్రధాన కార్యదర్శిగా ప్రసన్న కోశాధికారిగా ఏ సుభాష్ ఉపాధ్యక్షులుగా బాల రంగాచారి, రామకృష్ణ. కార్యనిర్వహణాధికారిగా ఎం మాణిక్యం. సంయుక్త కార్యదర్శులుగా నర్సింగ్ రావు, సత్యనారాయణ రెడ్డి. ప్రచార కార్యదర్శులుగా సి శ్రీనివాస్, రాజశేఖర్. ఈసీ మెంబర్లుగా యాదయ్య, జహంగీర్, శ్రీశైలం, రమేష్, మొగులయ్య, వెంకటయ్య, నాగయ్య, నర్సింగ్ రావు, ఆనంద్ రావు, ఇస్మాయిల్.



పంచాయతీ కార్యదర్శుల జేఏసీ వికారాబాద్ జిల్లా కన్వీనర్ గా కే రామచంద్రయ్య, కో కన్వీనర్ ఫారూఖ్, తారక్ చారి, వీణ. సభ్యులుగా గోపాల్, రాము, రవి, జహంగీర్, మొగులయ్య, ఆనంద్ రావు, రాఘవేందర్ గౌడ్, రవి, సి రాములు, బాల రంగాచారి, రాజశేఖర్, సత్యనారాయణ రెడ్డి, అశోక్, లక్ష్మి, ఇందిర, శ్రీశైలం. ఏకగ్రీవంగా వికారాబాద్ పంచాయతీ కార్యదర్శులు ఎన్నుకున్నారు. తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల నూతన సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన కె రామచంద్రయ్య మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను సానుకూల దృక్పథంతో ఆలోచించి ప్రభుత్వ పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని అన్నారు. ప్రభుత్వం అప్పజెప్పిన ప్రతి పనిని పంచాయతీ కార్యదర్శులపై ఒత్తిడి లేకుండా చేయుటకు నా శాశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వికారాబాద్ జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం నూతన అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. కార్యదర్శులకు ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే స్పందించి సమస్య పరిష్కారమయ్యేంతవరకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. కార్యదర్శుల ఐకమత్యమే సంఘం సమస్యల పరిష్కారానికి మూలకారణంగా ఉంటుందని గుర్తు చేశారు.

## నేడు సింగరాయపాలెంలో ఉచిత వైద్య శిబిరం..

### బీఆర్ఎస్ నాయకులు ఏలూరు శ్రీనివాసరావు..

కొనిజర్ల, మార్చి 19 (ప్రజా పాలన న్యూస్): హైదరాబాద్ యశోద ఆసుపత్రి సహకారంతో బీఆర్ఎస్ కొనిజర్ల మండల ప్రధాన కార్యదర్శి ఏలూరు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన కొనిజర్ల మండలంలోని సింగరాయపాలెం గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు ఏలూరు శ్రీనివాసరావు ఆదివారం విలేకరులకు తెలిపారు. గుండె, ఎముకలు, స్త్రీలు సాధారణ వ్యాధులకు సంబంధించిన డాక్టర్లు పాల్గొంటారని తెలిపారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు కొనసాగుతుందని, ఈ శిబిరాన్ని రోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



## నేడు మండలంలో మంత్రి పువ్వాడ, జడ్పీ ఛైర్మన్ లింగాల పర్యటన

బోనకల్, మార్చి 19 ప్రజా పాలన ప్రతినిధి: నేడు మండలంలో రాష్ట్ర రవాణా శాఖ మాత్యులు పువ్వాడ అజయ్ కుమార్,జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ లింగాల కమల్ రాజు పర్యటించనున్నట్లు బీఆర్ఎస్ మండల




అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జున రావు తెలిపారు. గార్లపాడు గ్రామం నందు నూతనంగా నిర్మించబడిన గ్రామపంచాయతీ కార్యాలయం సాయంత్రం 4:00గంటలకు ప్రారంభోత్సవ కార్యక్రమానికి వారితో పాటుగా రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండపాల కోటేశ్వరరావు విచ్చేయుచున్నారు.కావున బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ సభ్యులు, అనుబంధ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరుచున్నాము.

## పట్లూరులో గాలిపోచమ్మ ఉత్సవాలు

వికారాబాద్ బ్యూరో 19 మార్చి ప్రజాపాలన : పశువులకు మేకలకు గొర్రెలకు గాలి శోకకుండా గాలి పోచమ్మ దేవతను కొలుస్తారని వికారాబాద్ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు దావల్ గారి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం మర్పల్లి మండల పరిధిలోని పట్లూరు గ్రామంలో గాలి పోచమ్మ ఉత్సవాలలో వికారాబాద్ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు దావల్ గారి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. గాలిపోచమ్మ ఉత్సవాలను రైతులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి పశువులు మేకలు, గొర్రెలు కల ప్రతి రైతు తమ పశు జాతిని కాపాడుకొనుటకు గాలికుంటు వ్యాధులు శోకకుండా ప్రతి ఏటా గాలి పోచమ్మ పండుగను ఇంటిల్లిపాది ఘనంగా జరుపుకుంటారు అని స్పష్టం చేశారు. వ్యవసాయానికి పశువులు ఎంతో ఉపయోగపడతాయని వెల్లడించారు. రైతులు పశు జాతిని తమ కుటుంబ సభ్యుల వలె జాగ్రత్తగా చూసుకుంటారని చెప్పారు. గాలి పోచమ్మ ఉత్సవాలలో భాగంగా రైతులు తమ ఇంటిలో ఉన్న పశువులను మేకలను గొర్రెలను శుభ్రంగా కడిగి అందమైన రంగులతో అలంకరిస్తారని వివరించారు.

# బీజేవైఎం ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

## - విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వాన్ని గద్దె దిప్పుతాం.

## -బీజేవైఎం మండల అధ్యక్షుడు పత్తి సత్యనారాయణ.

చేవెళ్ల మార్చి19, (ప్రజాపాలన):- టీఎస్ పిఎస్ సి పేపర్ లీకేజీ ఖండిస్తూ చేవెళ్ల మండల కేంద్రంలో బీజేవైఎం మండల అధ్యక్షులు పత్తి సత్యనారాయణ ఆధ్వర్యంలో కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన దీక్ష చేసారు.

బీజేవైఎం మండల అధ్యక్షులు పత్తి సత్యనారాయణ అసెంబ్లీ కన్వీనర్ అలవాడ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ

టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజ్ విషయంలో ప్రభుత్వ పెద్దల హస్తముందన్నారు.

ఈ వ్యవహారంపై ప్రభుత్వానికి కనీసం చిత్త శుద్ధి లేదని,

ఎంతో విద్యార్థుల భవిష్యత్ తో ఆడుకుంటున్న, వారిని చూస్తూ విద్యార్థుల సమస్యలను గాలి వదిలేసిందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి,కెసిఆర్ మంత్రులు,







ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీ కవిత కేసుపై శ్రద్ధ చూపడం సిగ్గుచేటు.డబ్బు, అధికారం మదంతో ఈ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు.

విద్యార్థుల భవిష్యత్తు కోసం పోరాడుతున్న యువ మోర్చా నాయకులను అరెస్టు చేసి అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టడం దుర్మార్గమైన చర్య తెలిపారు.

ప్రభుత్వం వెంటనే యువ మోర్చా నాయకులపై పెట్టిన కేసులు ఎత్తివేసి, వారిని విడుదల చేయాలని డిమాండ్ చేసారు.

ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సింగపురం రమేష్ బిజెపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అత్తిలి అనంతరెడ్డి చేగురు మల్లారెడ్డి ఉపాధ్యక్షులు కృష్ణ గౌడ్ వెంకట్ రెడ్డి సర్వలింగం పార్టీ సీనియర్ నాయకులు ఆంజనేయులు గౌడ్ అప్పేట్ల శ్రీనివాస్ కృష్ణ ఓ బి సి జిల్లా కార్యవర్గ సభ్యుడు చీర శ్రీనివాస్ యాదవ్ బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి మధుకర్ రెడ్డి భాస్కర్ ఉ పాధ్యక్షులు రాజు అభిలాష్ బాబు కృష్ణమోహన్ ప్రవీణ్ రెడ్డి విజయం కార్యదర్శులు కార్యదర్శి శివ గౌడ్ మహేశ్వర్ రెడ్డి బీజేవైఎంటౌన్ ప్రెసిడెంట్ బండారు శేఖర్ రెడ్డి దళిత మోర్చాఅధ్యక్షులు అశోక్ ప్రకాష్ నవీన్ శ్రీను వెంకటేష్ భాస్కర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు

# రైతులకు పంట నష్టపరిహారం చెల్లించాలి

వికారాబాద్ బ్యూరో 19 మార్చి ప్రజాపాలన : అన్నదాత తాను కష్టపడుతూ ఇతరులకు ఐదు వేళ్ళు నోట్లోకి వెళ్ళేటట్లు అహర్నిశలు కృషి చేస్తాడు. అన్నదాత సుఖంగా ఉన్న నాడే ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవిస్తారు. అన్నదాతే సంక్షోభంలో కొట్టుమిట్టాడితే దేశం కరువు కాటకాలతో అల్లాడుతుంది. వ్యవసాయమే ప్రధాన జీవనాధార రాబడి. ప్రకృతి వైపరీత్యాలను, అప్పులు ఇచ్చిన వారి నుండి తట్టుకొని ఇంటిల్లిపాది కష్టపడితేనే పంట చేతికొస్తుంది. ప్రకృతే ఆగ్రహిస్తే రైతు కుటంబాలన్నీ రోడ్డు పాలవుతాయనడంలో ఎలాంటి సందేహం లేదు. గురు, శుక్రవారాలలో కురిసిన వడగండ్ల అకాలవానతో చేతికొచ్చిన పంట సర్వనాశనం అయ్యింది. శనివారం వికారాబాద్ మండల పరిధిలోని జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు జగ్గరి రత్నారెడ్డి, శివారెడ్డి పెట్ మాజీ పిఎసిఎస్ చైర్మన్ కిషన్ నాయక్, మండల పరిషత్తు అధ్యక్షురాలు కామిడి చంద్రకళ కమాల్ రెడ్డి, బ్లాక్ ఎ అధ్యక్షుడు కామిడి అనంత్ రెడ్డిలు కామారెడ్డిగూడ రైతులు కైల రఘుపతిరెడ్డి, కైల శ్రీకాంత్ రెడ్డి, సామల ప్రభాకర్ రెడ్డి, కైల నర్సింహారెడ్డి, గడ్డమీది రాంరెడ్డి, సామల గోవర్ధన్ రెడ్డి, బొటుకు వెంకటేశం, సామల మహేందర్ రెడ్డి, సామల పర్మారెడ్డి, కైల సుదర్శన్ రెడ్డి, సామల విఠల్ రెడ్డి, కౌలు రైతు మహమ్మద్ ఖాదర్ లతో కలిసి క్షేత్ర స్థాయిలో నష్టపోయిన పంటలను నిశితంగా పరిశీలించారు.

# టీఎస్పీఎస్సీ నిరుద్యోగులకు 2 లక్షల నష్టపరిహారం వెంటనే చెల్లించాలి

## రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ బీపీ నాయక్

### కేటీఆర్ బాధ్యతారహితంగా పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారు

బోనకల్, మార్చి 19 ప్రజాపాలన ప్రతినిధి: స్థానిక మండల కేంద్రంలోని బీపీ నాయక్ క్యాంపు కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు వీరప్నేని అప్పారావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ప్రసంగించిన రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ బీపీ నాయక్ ,ఆయన మాట్లాడుతూ టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజ్ వ్యవహారంలో కేటీఆర్ బాధ్యతారహితంగా పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని, ఇది కేవలం ఒకరిద్దరు చేసిన తప్పిదం మాత్రమే కాదు వీటి వెనక మంత్రులు కేటీఆర్,హరీష్ రావు లతో పాటు ఎమ్మెల్సీ కవితల హస్తం కూడా ఉందని అనుమానం వ్యక్తం చేశారు.ఈ ఘటన పైన సిట్టింగ్ జడ్జిల సమక్షంలో విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తే సిట్ అధికారులకు ఇచ్చాం అని సాక్షాలను తారుమారు చేయడానికి కేటీఆర్ ప్రయత్నం చేస్తున్నారనీ, 30 లక్షల మంది నిరుద్యోగులు టీఎస్పీఎస్సీ నమ్ముకొని వారి



జీవితాలను ప్రాణాలను పణంగా పెట్టి ఉద్యోగాల కోసం పోరాటం చేస్తుంటే ఇంత బాధ్యతారహితంగా ప్రవర్తించి లీకేజ్ అయింది. అది కేవలం ఒకరిద్దరి తప్పిదం మాత్రమే, ఈ ఘటనతో ప్రభుత్వానికి ఏ సంబంధం లేదు అని బుకాయిస్తూ మాట్లాడటం కచ్చితంగా నిరుద్యోగుల్లో అనుమానాన్ని రేకెత్తిస్తుందని, పరీక్ష పేపర్లు అమ్ముకునే స్థాయికి ఈ ప్రభుత్వం దిగజారిందని, టీఎస్పీఎస్సీ చైర్మన్ నో ఏ ఒకరిద్దరిను బదనాం చేసి రాష్ట్ర ప్రభుత్వం ఈ కుంభకోణాన్ని పక్కదారి పట్టిస్తుందని అన్నారు.లక్షల మంది నిరుద్యోగులు లక్షలు కూడబెట్టి సమయాన్ని వెచ్చించి కుటుంబానికి దూరంగా ఉండి పరీక్షల కోసం సాధన చేస్తుంటే వారి నమ్మకాన్ని వారి కృషిని ఈ ప్రభుత్వం దొడ్డిదారిలో అమ్ముకుంటుందని,నిరుద్యోగులు టీఎస్పీఎస్సీని, బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని నమ్మే ప్రసక్తిలో లేదని, నష్టపోయిన నిరుద్యోగులందరికీ తలా 2 లక్షల రూపాయల నష్టపరిహారం వెంటనే చెల్లించాలని అట్లాగే రాష్ట్రంలో ఉన్న 30 లక్షల మంది నిరుద్యోగులు అందరికీ వెంటనే నిరుద్యోగ భృతి చెల్లించాలని, గత ఆరు మాసాలుగా నిర్వహించిన అన్ని టీఎస్పీఎస్సీ పరీక్షలను రద్దుచేసి సిట్టింగ్ జడ్జిల్లా సమక్షంలో కమిటీని ఏర్పాటు చేసి పరీక్షలను పారదర్శకంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని, పరీక్షలను కూడా సజావుగా నిర్వహించలేని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని వెంటనే రద్దు చేయాలని భారతీయ జనతా పార్టీ నుండి డిమాండ్ చేశారు.ఈ విషయం పైన గవర్నర్ త్వరలోనే కలుస్తామని, నిరుద్యోగులందరికీ న్యాయం చేకూర్చేలా పోరాటం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు జంపాల రవి, కారంగుల మురళీకృష్ణ, కలాసాని పరశురాం, మరీదు పరశురాముడు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాలకుల నిర్లక్ష్యంవల్ల వ్యవస్థ మొత్తం బ్రష్టు పడుతోంది

ఇబ్రహీంపట్నం మార్చి తేదీ 19 ప్రజాపాలన ప్రతినిధి: టీఎస్పీఎస్సీ లీకేజీల వ్యవహారంపై మంత్రి కేటీఆర్ ప్రెస్ మీట్ పెట్టి పక్కన టిఎస్పిఎస్సి చైర్మన్ జనార్దన్ రెడ్డిని కూర్చోబెట్టుకుని బాధ్యతారహితంగా, దౌర్భాగ్యంగా మాట్లాడడం చాలా బాధాకరమని ఇబ్రహీంపట్నం వైయస్సార్ యువసేన నాయకులు దూసరి వేణు ప్రసాద్ గౌడ్ ఆరోపించారు. గత పాలకులు చేస్తున్నటువంటి నిర్వహణ వల్ల పేపర్ లీకేజీ కావడంతో విద్యార్థులు



సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదే కాకుండా ఇబ్రహీంపట్నం మంచాల్ రోడ్డు లో నిర్మించిన మార్కెట్ మడిగెలు ప్రజలకు తక్షణమే అందుబాటులోకి తెచ్చి లబ్ధిదారులకు అందించేయాలన్నారు. రోడ్ల పైన ఎక్కడ పడితే అక్కడ చిరు వ్యాపారాలు, పండ్లు, కూరగాయల వ్యాపారాలు కొనసాగించడం వల్ల అనేక ఇబ్బందులు ఎదురై ట్రాఫిక్ కు అంతరాయం కలిగి తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటాయని తక్షణమే మార్కెట్ మడియలు లబ్ధిదారులకు అందజేయాలని దూసరి వేణు ప్రసాద్ గౌడ్ అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో రేషన్ కార్డు లేక ఎంతో మంది పట్టణ ప్రజలు విలవిలలాడుతున్నారని, రేషన్ సరుకులు అందక ఆర్థిక సాయం లేక ఇబ్బంది పడుతున్నారని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేసే పనులను చూస్తే ఒకపక్క లిక్కర్ మాఫియా మరోపక్క రైతుల గోసలు రాష్ట్రంలో గందరగోళంగా కనిపిస్తున్నాయని ఆయన అన్నారు. పట్టణ సమస్యలు తీర్చకపోతే ప్రజల ఆగ్రహానికి గురువారం రావాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

# మెగా ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

వేడివల్లి, మార్చి 20 (ప్రజాపాలన ప్రతినిధి) మధుర చారిటబుల్ ట్రస్ట్ మరియు కిమ్స్ హాస్పిటల్ సౌజన్యంతో ఉప్పల్లో నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ ఉచిత వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా మధుర చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొని ప్రారంభించారు.

ఈ ఉచిత మెగా వైద్య శిబిరం సెయింట్ మార్ఫ్ హైస్కూల్, బీరప్ప గడ్డ, ఉప్పల్ ,చిల్కానగర్ డివిజన్లో నిర్వహించారు. భారీ ఎత్తున చిలుకానగర్ డివిజన్ వాసులు పాల్గొన్నారు. గత 25 సంవత్సరాలుగా మధుర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉప్పల్ నియోజకవర్గంలో అనేక రకాల ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్న రాగిడి లక్ష్మా రెడ్డి.

ఈ మెగా క్యాంప్ లో జనరల్ మెడిసిన్, కార్డియాలజీ, ఆర్థోపెడిక్, పీడియాట్రిక్స్, గైనకాలజీ, ఆప్తమాలజీ,విభాగాలకు చెందిన



వైద్యులు పాల్గొన్నారు.

కంటిచూపు సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ఈ పథకం రూపుదిద్దుకుంది. ఈ పథకాన్ని మధుర చారిటబుల్ ట్రస్ట్ వారు సొంత ఖర్చుతో ఉచితంగా ఉప్పల్ నియోజకవర్గం ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి, కళ్లద్దాలు, అవసరమైన వారికి శస్త్రచికిత్సలు, మందులను అందజేస్తున్న మధుర చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రాగిడి లక్ష్మా రెడ్డి.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలో అన్ని డివిజన్లో ఇలాంటి సేవా కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తామని, మా ఈ ట్రస్ట్ ద్వారా మహిళలకు ఉపాధి కల్పన ధ్యేయంగా కుట్టుమిషన్లు, అల్లికలు, ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాలు, విద్యార్థులకు నోటు పుస్తకాలు, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు బహుమానాలు, విదేశీ చదువులకు ప్రోత్సాహకాలు అందిస్తూ, వారి భవిష్యత్తుకు బాటలు వేస్తూ మరెన్నో ఇలాంటి సేవా కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తామని తెలియజేశారు.

# టీఎల్‌పేట చర్చిలో వార్షికోత్సవ ప్రార్థనలు..

ఏన్కూర్, మార్చి 19 (ప్రజా పాలన న్యూస్): తూతక లింగన్నపేట ఆర్సీఎం చర్చిలో ఆదివారం పునీత జోజప్ప మందిరం, చర్చి వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మత గురువులకు గుడ్‌న్యూస్ బాలికలు నృత్యంతో స్వాగతం పలికారు.



సెయింట్ జోసఫ్ ప్రెవెన్సియల్ ఫాదర్ బత్తుల జయరాజు పార్థనల్లో పాల్గొని క్రీస్తు సందేశాన్ని అందించారు. విచారణ పరిధిలోని వివిధ మండలాల నుంచి క్రైస్తవులు పెద్దసంఖ్యలో హాజరయి ప్రార్థనల్లో పాల్గొన్నారు. మాలధరించి క్రైస్తవ భక్తులు సాయత్రం వరకు ప్రార్థనల్లో పాల్గొన్నారు. చర్చికమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదానం చేశారు. కార్యక్రమంలో రెవరెండ్ ఫాదర్ ఎం.జోజప్ప, గుడ్‌న్యూస్ సూపీరియర్ నిజావర, ప్రిన్సిపల్ సిస్టర్ బ్రిటో, మత పెద్దలు, చర్చి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా. దళిత హక్కుల పోరాట సంఘం. జిల్లా కార్యదర్శిగా వెంకట స్వామి

శేరిలింగంపల్లి ప్రజా పాలన న్యూస్ రంగారెడ్డి జిల్లా. దళిత హక్కుల పోరాట సంఘం. జిల్లా కార్యదర్శిగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు వేసు రత్నం కి సిపిఐ పార్టీ నాయకులకు రుణపడి ఉంటానని వెంకట స్వామి అన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ను సక్రమంగా అమలు చేయాలని




రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దళితులకు. అన్యాయం దోపిడీ మొదలైందని.. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాను నిధులను నీరుగార్చి విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్నారు అని సబ్ ప్లాన్ నిధులు కేటాయించకుండా.. మోసపూరితమైన దళిత బందును తీసుకొచ్చి. నిజమైన దళితులకు ఇవ్వకుండా వాళ్ల పార్టీ కార్యకర్తలకు. ధనవంతులకు దళిత బంధువులు ఇవ్వడం సిగ్గుచేటని అన్నారు . దళిత హక్కుల కోసం అంబేద్కర్ ఆశయాలలో నడుచుకుంటానని రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా నా దృష్టికి వచ్చిన సమస్యలపై పరిష్కరించడానికి కృషి చేస్తానని అవకాశం ఇచ్చిన నాయకుల కు రుణపడి ఉంటానని అన్నారు.

# పేద ముస్లిం ప్రజలకు రంజాన్ పండుగ సరుకులు పంపిణీ

వికారాబాద్ బ్యూరో 19 మార్చి ప్రజాపాలన : రంజాన్ పండుగను ప్రతి ముస్లిం కుటుంబం సుఖసంతోషాలతో జరుపుకోవాలని మదర్సా



చైర్మన్ గులాం కలీముద్దీన్ ఆకాంక్షించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని రంజాన్ పండుగను పురస్కరించుకొని పట్టణంలోని అరిఫుల్ మదర్సాలో 350 మంది బీద ముస్లింలకు రంజాన్ నెలకు సరిపడు సరుకులు పంపిణీ చేశారు. ప్రతి ముస్లిం కుటుంబం తాను సంపాదించిన సంపాదనలో

2.5 శాతం నిరుపేద ముస్లిం కుటుంబాలకు దానధర్మం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ ఇర్ఫాన్, ఇమ్రాన్, హాజీ, ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ కాలనీలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం

మధిర మార్చి 19 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం నాడుహనుమాన్ కాలనీలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా సభ్యత్వాలను, కరపత్రాలను పంచుతూ, తెలుగుదేశం పార్టీ చేపట్టిన కార్యక్రమాలను గురించి వివరిస్తూ, ప్రచారం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మధిర పట్టణ కన్వీనర్ మల్లాది



హనుమంతరావు, మేడా వెంకటేశ్వరరావు, ఆధ్వర్యంలో తోట నాగరాజు, కృష్ణ కుమారి, బత్తుల కృష్ణ, బత్తుల మల్లేశ్వరి, బత్తుల బక్కయ్య భక్తుల రమణ, భక్తుల తిరుపతిరావు, బత్తుల రాఘవులు సభ్యత్వాలను సేకరించారు.




# డైరెక్ట్ ఓటిటిలో రవిబాబు నుంచి లేటెస్ట్ థ్రిల్లర్.!




ఇప్పుడు టాలీవుడ్ సినిమా దగ్గర గాని తమిళ్ సినిమాలో గాని ఇప్పుడు వస్తున్న క్రైమ్ థ్రిల్లర్స్ ఏమో గాని కొన్నాళ్ల కితం మన టాలీవుడ్ టాలెంటెడ్ దర్శకుడు మరియు నటుడు అయినటువంటి రవిబాబు తెరకెక్కించిన అనసూయ, అమరావతి లాంటి థ్రిల్లర్స్ ఆడియెన్స్ లో స్పెషల్ ప్లేస్ ని సొంతం చేసుకున్నాయి. థ్రిల్లర్, కామెడీ అలాగే హారర్ బ్యాక్ డ్రాప్ లో తాను చేసే సినిమాలు యూనిక్ గా టచ్ చేస్తూ ఉంటాడు. మరి అలా చాలా కాలం తర్వాత అయితే తాను చేసిన లేటెస్ట్ క్రైమ్ థ్రిల్లర్ చిత్రం "అసలు". రవిబాబు ఆల్రెడీ చేసిన అవును 1, 2 అలాగే లడ్డు బాబు సినిమాలో హీరోయిన్ పూర్ణ ఈ సినిమాలో నటించింది. మరి ఈ చిత్రం అయితే డైరెక్ట్ ఓటిటి లో రిలీజ్ కానున్నట్టుగా ఇప్పుడు ఫిక్స్ అయ్యింది. అయితే ఈ సినిమాని 'ఈటీవీ విన్' ఓటిటి యాప్ వారు స్ట్రీమింగ్ కి తీసుకురానున్నారు. అలాగే ఈ చిత్రం అయితే ఈ ఏప్రిల్ 5 నుంచి అధికారికంగా ఇందులో రిలీజ్ కానుంది.

# సలార్ తర్వాత శృతి రేంజ్ మారుతుందా..!



కమల్ గారాల పట్టి శృతి హాసన్ ముందు తనకు మ్యూజిక్ మీద స్పెషల్ ఇంట్రెస్ట్ ఉండటంతో మ్యూజిక్ డైరెక్టర్ గా ప్రయత్నించాలని అనుకుంది కానీ అలా వర్క్ అవుట్ కాలేదు ఇక హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చి చాలా రోజుల పాటు స్ట్రగుల్ అయ్యింది. గబ్బర్ సింగ్ సినిమాతో సూపర్ హిట్ అందుకున్న శృతి హాసన్ అప్పటి నుంచి వెనక్కి తగ్గలేదు. తెలుగు తమిళ సినిమాల్లో నటిస్తూ వస్తున్న శృతి హాసన్ కొన్ని కారణాల వల్ల టాలీవుడ్ కి దూరమైంది. అయితే మళ్లీ రీ ఎంట్రీ ఇచ్చి వరుస సినిమాలు చేస్తుంది. శృతి హాసన్ ఈ ఏడాది తెలుగులో సూపర్ ఫాంలో ఉంది. సంక్రాంతికి వచ్చిన వీర సింహా రెడ్డి వాల్తేరు వీరయ్య రెండు సినిమాల్లో ఆమె నటించింది. ఆ రెండు హిట్లు కొట్టడంతో శృతి డిమాండ్ మరింత పెరిగింది. ఇక మరోపక్క ప్రభాస్ సలార్ లో కూడా అమ్మడు నటిస్తుంది. సలార్ తర్వాత ది ఐ అనే ఇంగ్లీష్ సినిమాకు సైన్ చేసింది శృతి హాసన్. తెలుగులో సీనియర్ హీరోల సినిమాలకు ఓకే చెప్పడంతో శృతి హాసన్ మళ్లీ రేసులో నిలిచింది. సలార్ తర్వాత శృతి హాసన్ టాలీవుడ్ లో వరుస క్రేజీ ఆఫర్లు అందుకోవడం పక్కా అని అంటున్నారు. శృతి కూడా తనకు ఆఫర్లు వస్తున్న టాలీవుడ్ మీద ప్రస్తుతం ఫోకస్ చేస్తుంది. కెరీర్ పరంగా టాలీవుడ్ లో గ్యాప్ వచ్చినా అది కూడా అమ్మడికి మంచే చేసిందని చెప్పొచ్చు. చిరు బాలయ్య లాంటి సీనియర్ హీరోలతో చేస్తే కెరీర్ రిస్క్ లో పడుతుంది అన్న లెక్కలేమి చూడకుండా వచ్చిన ప్రతి ఛాన్స్ చేసుకుంటూ వెళ్తుంది అమ్మడు. అందుకే తెలుగులో శృతి మళ్లీ ఫామ్ లోకి వచ్చింది. పవన్ తో వకీల్ సాబ్ చిరుతో వాల్తేరు వీరయ్య బాలయ్యతో వీర సింహా రెడ్డి ఇలా మూడు భారీ సినిమాల్లో నటించడం వల్ల శృతికి తెలుగులో డిమాండ్ అలానే కొనసాగుతుందని అర్ధమవుతుంది. తెలుగుతో పాటుగా తమిళంలో కూడా సినిమాలు సైన్ చేస్తుంది శృతి హాసన్.

# ప్రభుదేవా నాటు సర్ప్రైజ్ పై చరణ్ ఇంట్రెస్టింగ్ పోస్ట్.!



మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ ఇపుడు తన లాస్ట్ సెన్సేషనల్ హిట్ సినిమా "రౌద్రం రణం రుధిరం" హిట్ అలాగే ఆ సినిమా నాటు నాటు సాంగ్ కి గాను ప్రఖ్యాత ఆస్కార్ అవార్డు రావడం ఎంతో గర్వకారణంగా నిలిచింది. ఇక ఈ ఈవెంట్ తర్వాత సినిమా యూనిట్ అందరికీ గ్రాండ్ వెల్కమ్ అందుకున్నారు. మరి అలాగే గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కి కూడా హైదరాబాద్ ఢిల్లీ లలో గ్రాండ్ వెల్కమ్ అందించగా నిన్న అయితే చరణ్ కి తాను నెక్స్ట్ చేస్తున్న భారీ సినిమా నుంచి ఇండియన్ మైఖేల్ జాక్సన్ తమ సినిమాకి మళ్ళీ వస్తున్నందుకు గాను నాటు నాటు స్టెప్పేసి కంగ్రాట్స్ చెప్తూ స్వీట్ సర్ప్రైజ్ ని అందించారు. మరి శంకర్ సినిమా నుంచి ఈ గిఫ్ట్ చూసిన చరణ్ ఇంతటి మంచి వెల్కమ్ ని అందించినందుకు చాలా థాంక్స్ చెప్తున్నానని అలాగే మా గ్రాండ్ మాస్టర్ ప్రభుదేవా స్వీట్ సర్ప్రైజ్ కి కూడా థాంక్స్ చెప్తున్నానని ఇప్పుడు ఆర్సి 15 షూట్ లో మళ్ళీ జాయిన్ అవుతున్నందుకు చాలా ఆనందంగా ఉందని తాను తెలిపాడు. దీనితో తన పోస్ట్ ఇప్పుడు వైరల్ గా మారింది.

# ధమ్కీ డైరెక్టర్ ను అందుకే తప్పించారట!



యువ నటుడు విశ్వక్ సేన్ ఒక పక్క సినిమాల్లో హీరోగా నటిస్తూనే... మరో పక్క దర్శకత్వం అవకాశం వస్తే ఏమాత్రం వెనక్కి తగ్గడం లేదు. ఫలక్ నామ దాస్ సినిమాతో డైరెక్టర్ గా మారిన ఆయన ఇప్పుడు డైరెక్టర్ గా రెండో సినిమా చేస్తున్నారు. విశ్వక్ సేన్ దర్శకత్వం వహించిన దాస్ కా ధమ్కీ మార్చి 22 న థియేటర్లలో విడుదల చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. రెండు రోజుల క్రితం జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్లో ఎన్టీఆర్ పాల్గొనడంతో సినిమాపై ఉన్న హైప్ అంచనాలు వేరే లెవెల్ కి చేరుకున్నాయి. ఇక స్వయంగా ఈ సినిమాని వన్మయి క్రియేషన్స్ అని సొంత బ్యానర్ మీద నిర్మించడంతో ఈ సినిమా ప్రమోషన్స్ లో కూడా విశ్వక్ సేన్ దూసుకుపోతున్నాడు. విశ్వక్ సేన్ సినిమాను ప్రమోట్ చేయడానికి ఎటువంటి అవకాశం వచ్చినా వదిలిపెట్టడం లేదు. తాజా ఇంటర్వ్యూలో విశ్వక్ సేన్ ఇటీవలి రెండు వివాదాల గురించి ఓపెన్ కామెంట్స్ చేశారు. ఆ రెండు వివాదాలు ఏమిటంటే ముందుగా దాస్ కా ధమ్కీ సినిమాకి మరో దర్శకుడు లైన్ లోకి వచ్చారు కానీ మధ్యలో విశ్వక్ సేన్ సినిమాని హ్యాండ్ ఓవర్ చేసుకున్నారు. ఆ తర్వాత సీనియర్ హీరో అర్జున్ డైరెక్ట్ చేస్తున్న సినిమా నుంచి విశ్వక్ సేన్ ఎందుకు తప్పుకున్నారు? ఈ రెండు వివాదాల గురించి అడిగినప్పుడు విశ్వక్ చాలా మెచ్యూరిటీతో సమాధానం ఇచ్చారు. నరేష్ కొప్పిలిని ధమ్కీ దర్శకుడిగా తప్పించడం గురించి విశ్వక్ మాట్లాడుతూ... పాగల్ లో నరేష్ దర్శకత్వ నైపుణ్యం చూసిన తర్వాత అతను దాస్ కా ధమ్కీకి న్యాయం చేస్తాడని నాకు అనిపించింది. ఆయన దర్శకత్వంలో షూటింగ్ ప్రారంభించాము. కానీ పేపర్ మీద ఉన్న దాన్ని ఆయన ప్రజెంట్ చేసే విధానంలో కొంత తేడా కొట్టింది. అందుకే దర్శకుడిగా బాధ్యతలు స్వీకరించాను. ఇక మా మధ్య ఎలాంటి పొరపొచ్చాలు లేవు. ఫ్యూచర్ లో ఆయన డైరెక్షన్లో కూడా నటిస్తానని చెప్పుకొచ్చారు. ఇక అర్జున్ సినిమా గురించి విశ్వక్ సేన్ మాట్లాడుతూ... ప్రస్తుతం ఆ సినిమాలో పనిచేస్తున్న వారందరి మీద నాకు గౌరవం ఉంది. కాబట్టి ఎలాంటి కామెంట్స్ చేయాలనుకోవడం లేదని అన్నారు.

# బాబు మళ్ళీ కన్ఫ్యూజన్ లో పడేశాడుగా!




సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఎస్ఎస్ఎంబి 28 మూవీ పై అందరిలో భారీ అంచనాలు నెలకొని ఉన్న సంగతి తెలిసిందే. అతడు ఖలేజా తర్వాత త్రివిక్రమ్ మహేష్ కాంబోలో వస్తున్న మూవీ కావడంతో హ్యాట్రిక్ హిట్ ఖాయం అని అంటున్నారు. తమన్ సంగీతం అందిస్తున్న ఈ మూవీలో పూజా హెగ్డే హీరోయిన్ గా నటిస్తుంది. శ్రీలీల మరో హీరోయిన్ గా నటిస్తున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ సినిమా హారికా హాసిని క్రియేషన్స్ బ్యానర్ పై సూర్యదేవర రాధాకృష్ణ ఈ మూవీని భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. రమ్యకృష్ణ జయరాం హైపర్ ఆది జగపతి బాబు ప్రకాష్ రాజ్ తదితరులు కీలక పాత్రలు చేస్తున్నారు. ఈ మూవీ షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్ అన్నపూర్ణ స్టూడియోస్ లో జరుగుతుండగా పలువురు ముఖ్య నటులపై కీలక సన్నివేశాలను యూనిట్ చిత్రీకరిస్తోందని సమాచారం. ఇక ఈ సినిమా ఆగస్ట్ లో రిలీజ్ 11 న రిలీజ్ చేస్తారు అని ఈ సినిమా నిర్మాత నాగ వంశీ గతంలో ప్రకటించారు. కానీ తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం... ఈ మూవీ అనుకున్న తేదీకి రిలీజ్ కాదు అని తెలుస్తుంది. ఇప్పటికే ఈ సినిమా రిలీజ్ వాయిదా పడుతూ వచ్చింది. తాజాగా మరోసారి వాయిదా పడుతుందని వార్తలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా మహేష్ బాబు సినిమా రిలీజ్ డేట్ పై మేకర్స్ కన్ఫ్యూజన్లో ఉన్నారని తెలుస్తుంది. ఇక ఈ మూవీ టైటిల్ తో పాటు ఫస్ట్ లుక్ ని మార్చి 22న ఉగాది రోజున ప్రకటించనున్నట్లు టాలీవుడ్ వర్గాల సమాచారం. అన్ని వర్గాల ఆడియన్స్ తో పాటు ముఖ్యంగా సూపర్ స్టార్ ఫ్యాన్స్ ని కూడా ఆకట్టుకునేలా భారీ యాక్షన్ తో కూడిన ఫ్యామిలీ కమర్షియల్ ఎంటర్టైనర్ గా త్రివిక్రమ్ దీనిని తెరకెక్కిస్తున్నారని తెలుస్తుంది. మహేష్ బాబు ఈ సినిమా తర్వాత దర్శక ధీరుడు రాజమౌళి దర్శకత్వంలో సినిమా చేయనున్నాడు. ఈ సినిమా హాలీవుడ్ రేంజులో ఉంటుందని తెలుస్తోంది. మహేష్ త్రివిక్రమ్ సినిమా తర్వాతే రాజమౌళి సినిమా ప్రారంభం కానుంది. ఇందుకోసమే డొనాల్డ్ ట్రంప్ వచ్చే వారాంతంలో టెక్సాస్లో భారీ ర్యాలీ కోసం చేయాలని చూస్తున్నాడు. మరి ట్రంప్ ను అరెస్ట్ చేస్తారా? లేదా? అన్నది వేచిచూడాలి.

# వైజాగ్ లో "దసరా" యూనిట్..ప్రమోషన్స్ జరిగేనా?




నాచురల్ స్టార్ నాని హీరోగా కీర్తి సురేష్ హీరోయిన్ గా దర్శకుడు శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కించిన సాలిడ్ మాస్ చిత్రం "దసరా". భారీ అంచనాలతో ఉన్న ఈ సినిమా పాన్ ఇండియా లెవెల్లో అయితే రిలీజ్ కి సిద్ధంగా ఉండగా ప్రస్తుతం చిత్ర యూనిట్ అంతా అగ్రెసివ్ ప్రమోషన్స్ లో సిద్ధంగా ఉన్నారు. ఇక ఈ ప్రమోషన్స్ లో భాగంగా అయితే వారు ఇప్పుడు వైజాగ్ కి చేరుకున్నారు. మరి వైజాగ్ లో నేడు జరగనున్న భారత్ ఆస్ట్రేలియా మ్యాచ్ లో అయితే మేకర్స్ తమ ప్రమోషన్స్ ని మంచి ప్లాన్ తో చేసుకున్నారు. అయితే ఇప్పుడు ప్రమోషన్స్ వైజాగ్ లో అనుమానకరంగానే ఉన్నాయని చెప్పాలి. ఎందుకంటే ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో వాతావరణం పరిస్థితి సరిగ్గా లేదు పైగా ఈరోజు నుంచి విశాఖ లో మ్యాచ్ అటు ఇటు గానే అంటున్నారు. మరి మేకర్స్ అయితే ఈ ప్రమోషన్స్ ఎలా చేస్తారో చూడాలి. ఇక ఈ సినిమాకి సంతోష్ నారాయణన్ సంగీతం అందించారు అలాగే ఎస్ ఎల్ వి సినిమాస్ వారు నిర్మాణం వహించారు. మార్చ్ 30న గ్రాండ్ గా పాన్ ఇండియా లెవెల్లో రిలీజ్ కానుంది.


PAY BACK TO SOCIETY SNEHA CLUB

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989